

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 143 | ఎడిటర్ : బరిగెల శివ | ఆదివారం 20, ఏప్రిల్ 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్


# పొంతనలేని పోస్టుమార్టం నివేదికలు




**హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)**

పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతదేహానికి సంబంధించిన ప్రాథమిక పోస్టుమార్టం నివేదికలో కనపరిచిన నిజాయితీ,ఫోరెన్సిక్ మెడిసిన్ అండ్ టాక్సీకాలోజీ విభాగానికి చెందిన నివేదికలో ఎక్కడా స్పష్టత లేదని డాక్టర్ బరిగెల శివ తీవ్రంగా మండిపడ్డారు. ప్రాథమిక ...ఫైనల్... ఒపీనియన్ నివేదికలో డాక్టర్ పి సుజాత పాతలోజి విభాగానికి చెందిన రిజిస్ట్రేషన్ నెంబర్ స్టాంప్ సంతకం ఎందుకు లేదని ప్రశ్నించారు. హిస్టోపాథాలజీ నివేదికను 11/4 /2025న మధ్యాహ్నం 12 గంటల 59 నిమిషాలకు తీసుకున్నట్లు చూపించారు కానీ సీసీ కెమెరాల ఆధారాలు ఇన్వార్డ్ అవుట్ వాడ ఆధారాలను ఎందుకు జతపరుచయలేకపోయారని సూటిగా అడిగారు. కెమికల్ అనాలసిస్ రిపోర్ట్ దివి 10/04/2025న సిద్ధపడినట్లుగా చూపిస్తూ దానిని దివి 11/04/2025 ఉదయం 11:30 నిమిషాలకు తీసుకున్నట్లు చూపించినప్పుడు సీసీ కెమెరాల ఆధారాలను ఇన్ వర్డ్... అవుట్ వర్డ్.... రికార్డు బుక్ ఆధారాలను ఎందుకు నివేదికలో పొందుపరచలేకపోయారని డాక్టర్లను సూటిగా ప్రశ్నించారు. డాక్టర్లు ఫైనల్ నివేదికను వ్యక్తిగత ఆలోచనతో, వ్యక్తిగత జ్ఞానంతో వ్యక్తిగత నమ్మకంతో నివేదికను సిద్ధపరచమని చెప్పారే తప్ప నిర్ధారించామని ఎక్కడ పేర్కొనలేదన్నారు. కెమికల్ ఎనాలసిస్ లో ఇథైల్ ఆల్కహాల్ కనుగొన్నామని విషయం

- మిగతా 2లో..

ప్రవీణ్ పగడాల గారి పోస్టుమార్టం రిపోర్ట్!



ఫైనల్ పోస్టుమార్టం నివేదికపై ప్రభుత్వ ఒత్తిడి స్పష్టంగా కనిపిస్తుంది

18 గాయాలలో రక్షణ గాయాలు.. బలమైన గాయాలు...ప్రాణాంతక గాయాల... లెక్కలు ఎక్కడ

పాస్టర్ హత్య కేసులో విచారణ అధికారులు డాక్టర్లా పోలీసులా....

ప్రాథమిక.. ఫైనల్.. పోస్టుమార్టం నివేదికలో డాక్టర్ పి సుజాత స్టాంప్ సంతకం ఎక్కడ.

ఫైనల్ నివేదిక డిస్పాచ్ తేదీ.... ఇన్ వార్డ్.... అవుట్ వార్డ్... తేదీలు ఉంటాయా...ఉండవా.!

డిఎస్పి ప్రశ్న అడగడం డాక్టర్లు సమాధానం చెప్పడం వింత చరిత్రగా ఉంది.

రోడ్డు యాక్సిడెంట్ అని ఆలోచనకొచ్చిన డాక్టర్లు డ్రంక్ అండ్ డ్రైవ్ యాక్సిడెంట్ నిర్ధారిస్తే నిజాయితీ బయటపడేది.

ఒక్క పాస్టర్ హత్యను ఖూనీ చేయడానికి 100 కుట్రలు పన్నాలా..

డాక్టర్ల ఫైనల్ ఒపీనియన్ కాస్ ఆఫ్ డెత్తా.. నిర్ధారించబడిన డెత్తా.. డాక్టర్లకే క్లారిటీ లేదు

డాక్టర్స్ రోడ్డు యాక్సిడెంట్ గా అవకాశం ఉంది అన్నారే తప్ప నిర్ధారించలేదు : డాక్టర్ బరిగెల శివ



డాక్టర్ బరిగెల శివ

జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

# అభివృద్ధిలో ప్రపంచంతో తెలంగాణ పోటీ



**ఢిల్లీ పరిస్థితులు చూసి గుణపాఠం తెచ్చుకోవాలి**

**మూసీరివర్ ఫ్రంట్ అభివృద్ధికి కొందరు అడ్డు**

**జపాన్ తెలుగు సమాఖ్య సదస్సులో సిఎం రేవంత్**

**హైదరాబాద్,ఏప్రిల్19(జై భీమ్ న్యూస్):**

అభివృద్ధిలో ప్రపంచంతోనే తెలంగాణ పోటీ అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రస్తుతం జపాన్ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్.. శనివారం జపాన్ తెలుగు సమాఖ్య కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. అన్ని రంగాల్లో తెలంగాణ అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. తెలంగాణ అభివృద్ధిలో జపాన్‌లోని తెలుగు వారు భాగం కావాలని పిలుపునిచ్చారు. తెలంగాణలో ఐటీ, ఫార్మా రంగంలో ప్రగతి సాధించామని.. రాష్ట్రంలో త్వరలోనే డ్రై పోర్ట్ ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు. టోక్యోలో రివర్ ఫ్రంట్‌ను పరిశీలించామన్నారు. మూసీనది ప్రక్షాళనకు కొందరు అడ్డుపడుతున్నారని మండిపడ్డారు. ఢిల్లీ పరిస్థితి చూసి మనం గుణపాఠం నేర్చుకోవాలన్నారు. మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణ, ఆర్ఆర్ఆర్, రేడియల్ రోడ్స్ తెలంగాణ పురోగతికి కీలకమని పేర్కొన్నారు. తెలంగాణ అభివృద్ధిలో అందరి సహకారం అవసరమని.. ప్రపంచంతో పోటీ-పడేలా తెలంగాణను అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. తెలంగాణలో ఐటీ-, ఫార్మా రంగంలో సాధించాల్సినంత ప్రగతి సాధించామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణ, రీజనల్ రింగ్ రోడ్, రేడియల్ రోడ్స్ తెలంగాణ పురోగతికి కీలకం. తెలంగాణకు పెట్టుబడులు రావాలి.. పరిశ్రమలు పెరగాలి. ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెంచాలనేదే ప్రభుత్వ ఉద్దేశం. రాష్ట్ర అభివృద్ధిలో అందరి సహకారం అవసరం. మీ తోడ్పాటు-తో ప్రపంచంతోనే మనం పోటీ- పడొచ్చు. ఆలోచనలను రాష్ట్ర ప్రభుత్వంతో పంచుకోండి. సొంత ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకోవడంలో ఉన్న ఆనందం మీకు తెలుసని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.



# చర్యలు అందరిపైనా..తనపైనేనా

**మరోమారు స్మితా సబర్వాల్ పోస్ట్**

**హైదరాబాద్,ఏప్రిల్19(జై భీమ్ న్యూస్):**

తెలంగాణ రాష్ట్రంలో కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారం ప్రస్తుతం రాజకీయంగా తీవ్ర దుమారం రేపుతున్న విషయం తెలిసిందే. ఈ వ్యవహారంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై అన్ని వర్గాల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఈ విషయంలో ప్రభుత్వం తీరును ప్రతిపక్ష పార్టీలు సహా పలువురు ప్రముఖులు, ప్రభుత్వ అధికారులు ఎండగడుతున్నారు. ఈ వ్యవహారంలో తెలంగాణ రాష్ట్ర పర్యాటకశాఖ కార్యదర్శి స్మితా సబర్వాల్ కు తెలంగాణ పోలీసులు నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. పోలీసులు పంపిన నోటీసులపై స్మితా సబర్వాల్ తాజాగా స్పందించారు. గచ్చిబౌలి పోలీసులకు తాను పూర్తిగా సహకరించినట్లు- చెప్పారు. చట్టాన్ని గౌరవించే వ్యక్తిగా పోలీసులు అడిగిన ప్రశ్నలకు వివరణ ఇచ్చినట్లు- తెలిపారు. ఆ పోస్టును తాను రీపోస్టు చేసినట్లే 2 వేల మంది షేర్ చేసినట్లు పేర్కొన్నారు. వాళ్లందరిపైనా ఇలాంటి చర్య తీసుకుంటారా..? చట్టం అందరికీ సమానమా.. ? ఎంపిక చేసిన వారినే టార్గెట్ చేస్తున్నారా.. అని ప్రశ్నించారు. దీనిపై స్పష్టత కోరినట్లు- స్మితా సబర్వాల్ తెలిపారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. కంచ గచ్చిబౌలి భూములకు సంబంధించి మార్చి 31న 'హాయ్ హైదరాబాద్' అనే ట్విట్టర్ హ్యాండిల్ నుంచి పోస్ట్ చేసిన గిబ్లి తరహాలో ఉన్న ఇమేజ్‌ని స్మితా సబర్వాల్ రీటీ-÷-వట్ చేశారు. సేవ్ హైదరాబాద్, సేవ్ హెచ్‌సీయూ బయోడైవర్సిటీ- అని పేర్కొన్నారు. ఆ పోస్టులో మష్రూమ్ రాక్ ఎదుట భారీ సంఖ్యలో బుల్డోజర్లు మోహరించగా, బుల్డోజర్లకు ఎదురుగా నెమలి, జింకలు ఉన్నాయి. దీనిపై విచారణ చేపట్టిన పోలీసులు ఇది ఫేక్ ఫొటో అంటూ అభియోగాలు మోపారు. ఈ మేరకు బీఎన్‌ఎస్ 179 సెక్షన్ కింద స్మితా సబర్వాల్‌కు పోలీసులు నోటీసులు పంపారు. ఈ వ్యవహారంలో ఇప్పటికే పలువురికి నోటీసులు జారీ చేసిన పోలీసులు విచారణకు పిలుస్తున్నారు.



# గుజరాత్‌లో బిజెపిని ఓడించి తీరుతాం



3

కొత్త నాయకత్వాన్ని తీసుకుని వస్తాం మా వ్యూహాలు మాకున్నాయి: రాహుల్



5

# నాన్న లేకున్నా.. అమ్మ కష్టపడి చదివిస్తోంది

అమ్మకోసం ఇకనుంచి మంచిగా చదువుకుంటా

కన్నీళ్లు పెట్టించిన చిన్నారి సాత్విక ప్రసంగం

భావోద్వేగానికి గురైన హరీష్ రావు

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

## భూ భారతి చట్టం రైతుల చుట్టం ఆర్ఓఆర్ భూమి హక్కుల రికార్డు చట్టం పై అవగాహన సదస్సు

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**



రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టం రైతుల చుట్టం ఆర్ఓఆర్ (రికార్డ్ ఆఫ్ రైట్స్) భూమి హక్కుల రికార్డు చట్టం పై అవగాహన సదస్సు శనివారం కాజీపేట మండల పరిధిలోని మడికొండ ఆర్.ఎన్.ఆర్ గార్డెన్స్ నందు నిర్వహించారు. సదస్సులో భూభారతికి సంబంధించిన వీడియోను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట నియోజకవర్గ శాసనసభ్యులు కె.ఆర్.నాగరాజు, జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య, జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. రైతులు తమ సమస్యలను అధికారులకు విన్నవించుకోగా, భూభారతి చట్టం ద్వారా వారి సమస్యలకు పరిష్కారం లభిస్తుంది అని తెలియజేశారు. భూభారతి చట్టం గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా రెవెన్యూ డివిజనల్ అధికారి రమేష్ రాథోడ్ రైతులకు వివరించారు. అనంతరం పెంబర్తి గ్రామంలో పైలెట్ ప్రాజెక్టు కింద చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ లబ్ధిదారులకు మొదటి విడతగా మంజూరైన చెక్కులను పంపిణీ చేశారు. వర్ధన్నపేట నియోజకవర్గ కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కులను కలెక్టర్, ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కుడా చైర్మెన్ ఇనగాల వెంకట్రామి రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్, కాజీపేట తాహసిల్దార్ భావ్ సింగ్, రెవెన్యూ అధికారులు, కార్పోరేటర్లు, కాజీపేట మండలంకు సంబంధించిన రైతులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## మంత్రిని కలిసిన అదూరు దేవరాజ్

**బెంగళూరు జై భీమ్ న్యూస్ :**



శనివారం రోజు ప్రజా విమోచన చాలువలి (సమతావాద) సంఘం తరపున కర్ణాటక రాష్ట్ర కార్యదర్శి అదూరు దేవరాజ్ నేతృత్వంలో బెంగుళూరు రూరల్ జిల్లా మహిళా అధ్యక్షురాలు మమతా ఆధ్వర్యంలో కర్ణాటక రాష్ట్ర ఆహార మంత్రి, ప్రముఖ నాయకుడు కె.హెచ్. మినియప్ప ను దేవనహల్లి తాలూకాలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలిసి పలు ఫిర్యాదులపై చర్చించి దళితుల సమస్యలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో హెబ్బల మునిరాజు పాల్గొన్నారు.

## కేయూ పరిధి ప్రయివేట్ డిగ్రీ కళాశాలలో పరీక్షలు వాయిదా..

**విశ్వవిద్యాలయ పరిక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

కాకతీయ విశ్వవిద్యాలయ పరిధిలోని కొన్ని ప్రైవేటు కళాశాలలు డిగ్రీ (రెగ్యులర్) రెండవ, నాల్గవ, అరవ అదే విధంగా డిగ్రీ (బ్యాక్ లాగ్) మొదటి, మూడవ, ఐదవ పరిక్షలకు సంబంధించి విద్యార్థి పరిక్షా ఫీజు, నామినల్ రోల్ పంపని నైపథ్యంలో ఏప్రిల్ 21 వ తేది నుంచి జరుగవలసిన కాకతీయ యూనివర్సిటీ డిగ్రీ (రెగ్యులర్) రెండవ, నాల్గవ, అరవ అదే విధంగా డిగ్రీ (బ్యాక్ లాగ్) మొదటి, మూడవ, ఐదవ పరిక్షలు వాయిదా వేస్తున్నట్టు, తిరిగి ఈ పరిక్షలు ఎప్పుడు నిర్వహించేది త్వరలో తెలియచేస్తామని పేర్కుంటూ విశ్వవిద్యాలయ పరిక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల నేటి సాయత్రం పత్రికా ప్రకటన విడుదల చేసారు.

## సీతంపేట గ్రామంలో చలివేంద్రం ఏర్పాటు

**హన్మకొండ జిల్లా(హాసన్ పర్తి) జై భీమ్ న్యూస్**

హసన్ పర్తి మండల పరిధిలోని గ్రామం సీతంపేటలో శనివారం రోజున జన వికాస, దాతల సహకారంతో ఈ చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. చలివేంద్రం దాతగా ఎండి సలీమా భర్త ఎండి యాకూబ్ ఆలీ జ్ఞాపకార్ధంగా గ్రామంలో ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీతంపేట గ్రామపంచాయతీ కార్యదర్శి కంచి హరిత హాజరై ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ బాలవికాస సాంఘిక సేవా సంస్థ వారు సీతంపేట గ్రామంలో పలు కార్యక్రమాలు చేస్తూ దాతలను కలిసి వేసవికాలంలో గ్రామస్తులకు గాని, ప్రయాణికులకు గాని, చల్లని మంచినీళ్లు త్రాగించాలనే ఉద్దేశంతో దాతలను మోటివేషన్ చేసి దాతల సహకారంతో ఇలాంటి కార్యక్రమాలు చేయడం చాలా బాగుందన్నారు. అదేవిధంగా ఈ కార్యక్రమానికి దాతగా ముందుకు వచ్చిన ఎండి సలీమాను అభినందించారు. అదేవిధంగా గ్రామంలో ప్రతి ఒక్కరు మానవసేవే మాధవసేవ 10 మందికి సేవ చేయాలని, ప్రతి ఒక్కరం ఏదో రకంగా సమాజానికి సేవ చేసే విధంగా ఉండాలని, సమాజానికి ఆదర్శంగా ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాలవికాస మండల కోఆర్డినేటర్లు అలువాల శోభ, పుల్ల పద్మ, గుర్ర మహేశ్వరి, ఆశా వర్కర్లు నదునూరి రజిత, మంత్రి రమ, గ్రామ పెద్దలు రాజిరెడ్డి, ఆదిరెడ్డి, గ్రామ కారోబార్ రవీందర్, గిన్నారపు రవి, ఆటో యూనియన్ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




# పొంతన లేని పోస్టుమార్టం నివేదికలు

మొదటి పేజీ తరువాయి

ఆర్ఎఫ్ ఎస్ఎల్ నివేదికలో తెలుపుతున్నప్పుడు. హెడ్ ఇంజురీస్ వివిధ రకాల ఇంజురీస్ కి ఇథైల్ ఆల్కహాల్ ఉందని చెప్పిన డాక్టర్లు ఒక్కొక్క బలమైన గాయానికి ఎంత శాతం ఆల్కహాల్ ఉందో నివేదికలో ఎందుకు చెప్పలేకపోయారన్నారు. పోలీసుల విచారణలో అంత కర్కశంగా తాగి పడి చనిపోయాడని వెల్లడించినప్పుడు డాక్టర్లు తాగి రోడ్ యాక్సిడెంట్లో చనిపోయాడని నిర్ధారించి నిజాయితీని బలపరుచుకుంటే బాగుండేదని అవహేళన చేశారు. ఫైనల్ నివేదికను రాజమహేంద్రవరం రూరల్ ఎంఆర్ఓకు డాక్టర్లు ఇచ్చినప్పుడు సంఘటన జరిగిన స్థలంలో మౌఖిక విచారణ నిర్వహించిన ఎమ్మార్వో నివేదిక ఆధారాలను ఎందుకు పరిగణలోకి తీసుకోలేదని సూటిగా ప్రశ్నించారు. ఎమ్మార్వో నివేదిక ఒకరకంగా... పోస్టుమార్టం నివేదిక మరో రకంగా..... పోలీసుల విచారణ పొంతన లేకుండా ఉండడం పట్ల సభ్య సమాజానికి ఏం సమాధానం ఇవ్వాలని కుట్రలు పన్నారన్నారు. ఎస్పీ విచారణలో సంబంధిత స్టేషన్ ఎస్ఐ వాకింగ్ కి వెళ్తూ శవాన్ని చూసి ఇచ్చిన సమాచారంతో కేసును పరిగణలోనికి తీసుకొని విచారించామని వెల్లడించగా. ఐజి దయల్డ్ కాల్ సమాచారంతో కేసును పరిగణలోకి తీసుకొని విచారించామని వెల్లడించినప్పుడు. ప్రాథమిక పోస్టుమార్టం నివేదికలో డాక్టర్స్ కానిస్టేబుల్ జి. కృష్ణకుమార్ పిసీ నెంబర్ 1758 రాజనగరం పోలీస్ స్టేషన్ కు చెందిన వ్యక్తి బాడీని గుర్తించాడని నివేదికలో పొందుపరచడం ఎంతటి సిగ్గుమాలినతనమన్నారు. పోలీస్ అధికారుల నివేదికకు ఎమ్మార్వో నివేదికకు డాక్టర్ల పోస్టుమార్టం పంచదామనివేదికకు ఏమాత్రం సంబంధంలేని అనుమానాలు దినదినం ప్రజల్లో బలంగా పేరుకుపోతున్నాయన్నారు. పాస్టర్ ప్రవీణ్ పగడాల హత్య కేసు విచారణ అధికారిని ఎస్ఐ స్థాయి అధికారితో కేసు కట్టించడం ఎంత దిక్కుమాలిన చర్య లాంటిదో పోలీసులు సిగ్గుతో తలవంచుకోవాలన్నారు. కెమికల్ ఎనాలసిస్, హిస్టోపాతాలజీ నివేదికల సీసీటీవీ ఫుటేజీలతోపాటు ఇన్ వర్డ్ అవుట్ వర్డ్ రికార్డ్ ఆధారాలను రాజమహేంద్రవరం మెడికల్ కాలేజ్ వెబ్సైట్లో పొందుపరిచి డాక్టర్లు వాళ్ళ నిజాయితీని బలపరుచుకోవాలన్నారు. డాక్టర్లు నిర్వహించిన పోస్టుమార్టం నివేదిక ఫైనల్ ఒపీనియన్ కాస్ ఆఫ్ డెత్గా పరిగణలోనికి తీసుకోవాలా ఫైనల్గా నిర్ధారించబడిన డెత్ గా పరిగణలోకి తీసుకోవాలా ఇలా ఏ రకంగా పరిగణలోనికి తీసుకోవాలో డాక్టర్లకే పొంతనలేదన్నారు.

ఫైనల్ నివేదికలో డాక్టర్ పి సుజాత రిజిస్ట్రేషన్ స్టాంప్ సంతకం లేకపోవడం ఎంతటి మోసమన్నారు. డీఎస్పీ ప్రశ్న అడిగితే డాక్టర్లు సమాధానం ఇవ్వడం ఏంటనీ సూటిగా అడిగారు. దీన్ని బట్టి చూస్తే ఫైనల్ విసేర, ఆర్ఎఫ్ఎస్ఎల్ నివేదిక సిద్ధపాటులో పోలీస్ అధికారులు డాక్టర్లు కుమ్మక్కయ్యారని బలమైన సాంకేతాలు, బలమైన అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు . ఫైనల్ పోస్టుమార్టం నివేదికలోని 18 గాయాల గాను 10 బలమైన గాయాలు హత్యకు నిదర్శనంగా కనిపిస్తుండగా లోతైన గాయాలను నివేదికలో నిర్ధారించిన డాక్టర్లు యాక్సిడెంట్ అనే పదం సొంతగా వాడారా ప్రభుత్వం... పోలీసు అధికారులు బెదిరిస్తే వాడారా డాక్టర్లే బయట పెట్టాలన్నారు. డీఎస్పీ లేఖకు డాక్టర్లు సమాధానం ఇచ్చిన పత్రంలో ఎంతటి మోసం దాగుందో క్రైస్తవ సమాజం, భారతదేశ సమాజం, తెలుగు రాష్ట్రాల ప్రజలు గమనించాలన్నారు. సంతకాలలో తేదీలను పొందుపరచిన డాక్టర్లు లేఖలలో డిస్పాచ్ తేదీని నివేదిక తేదీలను ఎందుకు రాయలేదని ప్రశ్నించారు. పాస్టర్ ప్రవీణ్ పగడాల తాగాడని ఆలోచనకు వచ్చిన డాక్టర్లు 18 భాగాలలో గాయాలు కనుక్కున్నామని నివేదికలో తెలిపినప్పుడు ఒక్కొక్క గాయానికి ఎంత పర్సంటేజ్ చొప్పున ఇథైల్ ఆల్కహాల్ ఉందో నివేదికలో ఎందుకు చెప్పలేదన్నారు. ప్రాథమిక నివేదిక సీసీ కెమెరాల మధ్యలో జరిగినప్పుడు ఫైనల్ నివేదికను ఎందుకు దొడ్డి దారిన నిర్వహించారని తెలుగు రాష్ట్రాల ప్రజలు సూటిగా అడుగుతున్నారని హెచ్చరించారు. ఒక అధికార వర్గం డాక్టర్ల వృత్తికి మచ్చ తెచ్చి పెడితే, మరొక అధికార వర్గం పోలీస్ వర్గానికి తలవంతులు తెచ్చిందని ఇక పోతే కూటమి ప్రభుత్వం బరితెగించిన పాలన కొనసాగిస్తుందని తీవ్రంగా మందలించారు. ఇదెక్కడి పాలనో ఏమోగానీ ప్రపంచంలో ఎక్కడ చూసి ఉండమని తీవ్రంగా విరుచుకుపడ్డారు. ప్రాథమిక.. ఫైనల్ నివేదికలలో డాక్టర్ పి సుజాత సంతకం అనుమాదాస్పదంగా మారడం తెలుగు రాష్ట్రాల ప్రజలు గమనించాలన్నారు. పోరంబోకు పాలనలో పొంతనలేని అణిచివేత కొనసాగుతుందని ప్రజాస్వామ్యాన్ని నాశనం చేస్తున్న ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వానికి తలవొంపులు తప్పవన్నారు. కులగజ్జి రాజకీయాలకు కాలమే సమాధానం చెబుతుందని గెలవకముందు ఒక మాట గెలిచాక మరో మాటతో ప్లేట్ ఫెరాయిస్తున్నారని తీవ్రంగా హెచ్చరించారు నరహత్యను పెంచి పోషిస్తున్నారు శాంతిని అణిచివేస్తున్నారని తీవ్రంగా మందలించారు. పవన్ సార్ ఇదేనా మీ నిజాయితీ అంటూ క్రైస్తవ సమాజం ప్రశ్నిస్తుందని ఇప్పటివరకు పాస్టర్ ప్రవీణ్ పగడాలపై నోరెత్తని మిమల్ని ఏ విధంగా అర్థం చేసుకోవాలో తెలుగు రాష్ట్రాల ప్రజలు గమనించలేక పోతున్నారని అనుకోవడం పొరపాటు పడొద్దన్నారు. ప్రభుత్వం చేతిలో ఉంది కదా అని ఎవరినైనా హత్య చేయిస్తాం ఎంతటి వాళ్ళనైనా అనిచివేస్తాం అనే కోణంలో మాజీ ఎంపీ హర్ష కుమార్ లాంటి పది సంవత్సరాలు ఎంపీగా పనిచేసిన నాయకున్నీ బ్రిటిష్ పాలకులకు మించి వేధించడం మీ అసమర్థపు పాలనకు అద్దం లాంటిదన్నారు. పోలీస్ అధికారులారా ప్రభుత్వాలకు లొంగి పనిచేయడం కన్నా యూనిఫామ్ నిజాయితీని కాపాడుతూ మనస్సాక్షితో ప్రజలకు సేవ చేయండి అని పిలుపునిచ్చారు. పోలీస్ అధికారమనేది సామాన్యమైనది కాదని దానికి ప్రపంచ స్థాయిలో గుర్తింపు ఉందని మరొకసారి గుర్తుకు చేస్తూ దిగజారుడు పనులకు సహాయంగా అడ్డగోలు రాజకీయాలకు అండగా ఖాకి యూనిఫామ్ ను తాకట్టు పెడితే సమాజం క్షమించదని అలాంటి వాళ్ళ అంతరాత్మ వాళ్లకు వాళ్లనే చూసి చీదరించుకుంటుందన్నారు. అక్రమాలకు పాల్పడుతున్న ప్రతి పోలీస్ అధికారి గుర్తించాలని హెచ్చరించారు. ఇరు రాష్ట్రాల్లో నిబద్ధత కలిగిన పోలీస్ ఉన్నత అధికారులు దేశస్థాయిలో పేరు మోస్తున్నారని అలాంటి అధికారులు కలిగిన పోలీస్ డిపార్ట్మెంట్లో సిగ్గుతో తలవంచుకునే పనులు చేస్తున్న కొంతమంది పోలీసు అధికారుల వల్ల యావత్ పోలీస్ విభాగానికి చెడ్డ పేరు వస్తుందని గుర్తించాలన్నారు. నాయకుల మాటలు విని నడిమంత్రపు సిరికి పాటుపడద్దని ప్రజల రక్షణ పోలీసు రక్షణగా భావిస్తూ ఉన్నది ఉన్నట్టుగా నిజాయితీని ప్రదర్శించాలని కోరారు. పాస్టర్ ప్రవీణ్ పగడాల హత్య కేసుకు సంబంధించిన పోస్టుమార్టం నివేదిక పొంతన లేకుండా ఉందని అట్టి నివేదిక కల్పించబడినదో సిద్ధపాటు చేయబడినదో సీసీటీవీ ఫుటేజ్ ఆధారాలు, కెమికల్ ఎనాలసిస్ ఆధారాలు, రికార్డు ఆధారాలు ,డాక్టర్ల సంతకాల ఆధారాలు ,డిఎస్పి అడిగిన ప్రశ్నకు డాక్టర్లు సమాధానం చెప్పిన ఆధారాలు ,మొత్తానిగా డాక్టర్లు ఆలోచన మాత్రమే వ్యక్తపరచారు తప్ప కేసును పూర్తిగా నిర్ధారించినట్లు ఎక్కడ నివేదికలో పొందుపరచలేదన్న నగ్న సత్యాన్ని గుర్తించాల్సి వస్తుందన్నారు. ఇంతవరకు ప్రభుత్వం పోలీసు విభాగమే తప్పులకు పాల్పడ్డారని భావిస్తున్న ప్రజలు డాక్టర్స్ కూడా పాస్టర్ మృతి పట్ల నిర్వహించిన పోస్టుమార్టం నివేదికతో తలవొంపులు తీసుకొచ్చి రాజమహేంద్రవరం మెడికల్ కళాశాల పరువును చీదరించుకునే విధంగా చేశారని గుర్తుకు చేశారు. త్వరలో నివేదిక ఆధారాలు బట్టబయలు కాబోతున్నాయని హెచ్చరించారు.

## ఒంటిమామిడిపల్లి పాఠశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

**ఐనవోలు:(జై భీమ్ న్యూస్)**

మన పిల్లల చక్కటి భవిష్యత్తు కోసం పూర్వ ప్రాథమిక స్థాయిలోనే విద్యార్థులకు బలమైన పునాది వేయాలని మండల విద్యాశాఖ అధికారి పులి ఆనందం పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని ఒంటిమామిడిపల్లి గ్రామంలో పీఎం శ్రీ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన పూర్వ ప్రాథమిక విద్యార్థుల గ్రాఫ్యుయేషన్ డే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ జిల్లాలో నే కాకుండా రాష్ట్ర స్థాయిలో మన పాఠశాల పేరు మారు మోగి పోతుందని కొనియాడారు. విశ్వ విద్యాలయంలో ఉన్నత విద్య, పీ హెచ్ డి లాంటి కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులకు ప్రభుత్వం ఏడాది చివరన అధికారికంగా స్నాతకోత్సవం నిర్వహించి ఆ కార్యక్రమంలో పట్టాల ప్రదానోత్సవం జరుగుతుంది. దీనికి భిన్నంగా ఒంటిమామిడి పల్లి పాఠశాల తల్లిదండ్రుల కమిటీ ప్రోత్సాహం తో, ఉపాధ్యాయులు నర్సరీ, ఎల్కేజీ, యూకేజీ పూర్తి చేసుకున్న విద్యార్థులకు రంగు రంగుల గౌన్లు వేసి యూనివర్సిటీ స్థాయిలో చిన్నారులకు పట్టాల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి విద్యార్థుల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో హాజరై వారి పిల్లల ఫోటోలను కెమరాల్లో బంధించుకున్నారు. ఈ తరహా కార్యక్రమాలు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి అని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మంద సదానందం తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడం వల్ల తల్లిదండ్రులకు పాఠశాల పైన సదభిప్రాయం కలగటమే కాకుండా ఉపాధాయులకు తల్లిదండ్రులకు చక్కటి అవినావ భావ సంబధం ఏర్పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల తల్లి దండ్రుల కమిటీ చైర్మన్ పెండ్లి నవీన్, వైస్ చైర్మన్ గోనె రాజు, సభ్యులు కరుణాకర్, రాజు, అడ్వైజర్ మోహమ్మద్ రఫీ, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.




## ప్రతి రైతుకు 11 నెంబర్లతో విశిష్ట సంఖ్య

**వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్**

జిల్లాలోని రైతులందరికి ప్రభుత్వ ఆదేశాల మేరకు 11 అంకెలు గల విశిష్ట సంఖ్యను కేటాయిస్తున్నట్లు జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ తెలిపారు. శనివారం జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయంలో జిల్లాలోని అన్ని మండలాల వ్యవసాయ విస్తరణ అధికారులు, మండల వ్యవసాయ అధికారులకు శిక్షణ కార్యక్రమం జరిగింది. క్షేత్రస్థాయి వ్యవసాయ సిబ్బందిని ఉద్దేశించి, క్షేత్రస్థాయిలోని ప్రతి రైతు రైతు రిజిస్ట్రేషన్ లో పాలుపంచుకునే విధంగా, విజయవంతం చేయాలని కోరారు. ప్రభుత్వ పథకాలు, రాయితీలు అందుకునేందుకు ఉపయోగమన్నారు. ఆధార్ తో దేశ ప్రతి పౌరునికి గుర్తింపు ఇచ్చినట్లుగానే, ప్రతి రైతుకు 11 నెంబర్లతో విశిష్ట సంఖ్య (యూనిక్ కోడ్) ని కేటాయించాలని కేంద్రం నిర్ణయించింది. వ్యవసాయ రంగాన్ని పూర్తిగా డిజిటలైజ్ చేయాలనే సంకల్పంతో కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఈ ప్రాజెక్టును చేపట్టడం జరుగుతుంది. భూమి ఉన్న ప్రతి రైతు తనకున్న భూములకు సంబంధించిన వివరములతో కూడిన సమాచారంతో ఈ ఫార్మర్ రిజిస్ట్రీ నిర్మించబడుతుంది. రెవెన్యూ శాఖ ద్వారా సేకరించిన భూ యాజమాన్య వివరములను రైతుయొక్క ఆధార్ సంఖ్యను అనుసంధానం చేయడం ద్వారా ఈ ఫార్మర్ ఐడిని కేటాయించడం జరుగుతుంది. ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు ఏ రకమైన చట్టబద్ధ యాజమాన్య హక్కును కల్పించదు. కేవలం రెవెన్యూ శాఖ వద్ద ఉన్న భూ యాజమాన్య వివరాలను ప్రామాణికంగా తీసుకొని ఈ రైతులకు ఫార్మర్ ఐడి కేటాయించడం జరుగుతుంది. కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ అనుసంధానం చేయడం జరుగుతుంది. పీఎం కిసాన్ లబ్ధిదారులకు తదుపరి విడత లబ్ధి పొందుటకు ప్రామాణికంగా ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు తప్పనిసరి చేస్తూ, కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసింది. రాష్ట్ర ప్రభుత్వమునకు సంబంధించిన పథకాలు అయిన రైతు భరోసా, రుణమాఫీ తదితర రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు ఫార్మర్ రిజిస్ట్రీకి ఏ రకమైన సంబంధం లేదు. రైతు విశిష్ట సంఖ్య (ఫార్మర్ ఐడి) పొందుటకు మీ ఆధార్, భూ యాజమాన్య పాస్ పుస్తకం ఆధార్కు లింకు చేయబడిన మొబైల్ నెంబరు తీసుకొని సమీపంలో వ్యవసాయ అధికారి లేదా వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించి ఫార్మర్ ఐడీకి రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. ఈ కార్యక్రమంలో గౌస్ హైదర్ సహాయ వ్యవసాయ సంచాలకులు(సాంకేతిక), సాంకేతిక వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.



# సం పా దకీయం

## సమాఖ్య రక్షణకై చారిత్రాత్మక తీర్పు



సుప్రీంకోర్టు దేశ సమాఖ్య సూత్రాలను పరిరక్షించే విధంగా నిజమైన ఒక చారిత్రాత్మక తీర్పునిచ్చింది. రాష్ట్ర శాసనసభ సంకల్పాన్ని వమ్ము చేసే విధంగా ఒక గవర్నర్ తీసుకునే చర్య ఏదైనా రాజ్యాంగ విరుద్ధమని ప్రకటించింది. న్యాయ మూర్తులు జస్టిస్ జె.బి.పర్దీవాలా, జస్టిస్ ఆర్.మహదేవన్ లతో కూడిన సుప్రీంకోర్టు ద్విసభ్య ధర్మాసనం వెలువరించిన 414 పేజీల తీర్పు చాలా ధైర్యవంతమైంది. తమిళనాడు శాసనసభ ఆమోదించిన బిల్లులను తొక్కిపట్టిన గవర్నర్ ఆర్యన్ రవి రాజ్యాంగ పదవి దుర్వినియోగాన్ని తప్పు పట్టింది. 1994లో ఎస్.ఆర్.బొమ్మై కేసులో 9 మంది సభ్యుల ధర్మాసనం ఇచ్చిన మైలురాయి వంటి తీర్పుల తరహాలోకి చెందే తీర్పు ఇది. రాష్ట్ర ప్రభుత్వాలను తొలగించటం కోసం 356వ అధికరణాన్ని నిరంకుశంగా ఉపయోగించే పద్ధతికి ఆ తీర్పు స్వస్తి పలికింది. ఆ విషయంలో కూడా గవర్నర్ల నివేదికను సాకుగా తీసుకుని ఈ నిరంకుశ అధికరణాన్ని దుర్వినియోగ పరచటం జరుగుతుండేది. అప్పటి నుంచి కేంద్ర ప్రభుత్వం 356 అధికరణంతో రాష్ట్ర ప్రభుత్వాలను రద్దు చేసి రాష్ట్రపతి పాలన విధించడంగా మారింది. రాష్ట్ర శాసనసభ ఆమోదించిన బిల్లులకు అనుమతినివ్వకుండా నిరవధికంగా తొక్కిపడుతున్న గవర్నర్ చర్యకు వ్యతిరేకంగా తమిళనాడు ప్రభుత్వం ఈ కేసులో సుప్రీంకోర్టుకు వెళ్ళింది. రాజ్యాంగంలోని 24వ అధికరణానికి అనుగుణంగా వ్యవహరించేందుకు గవర్నర్ నిరాకరించడంపై రాష్ట్ర ప్రభుత్వం రిట్ పిటిషన్ దాఖలు చేసింది. 200 అధికరణం ప్రకారం గవర్నర్‌కు మూడు అవకాశాలు (ఆప్షన్లు) ఉంటాయి. ఒకటి అసెంబ్లీ ఆమోదించిన బిల్లుపై ఆమోద ముద్ర వేయటం. లేదా తన ప్రశ్నలతో, వ్యాఖ్యలతో బిల్లును సభకు తిప్పి పంపడం. కాదంటే ఈ బిల్లు రాజ్యాంగ సూత్రాలను ఉల్లంఘిస్తుందని భావిస్తున్నట్లయితే రాష్ట్రపతి పరిశీలన కోసం పంపించటం అన్న మూడు పద్ధతులలో ఏదో ఒకటి అనుసరించాలి. ప్రస్తుతం ఈ కేసులోనే పది బిల్లులను తమిళనాడు శాసనసభ ఆమోదించి పంపగా గవర్నర్ ఆమోద ముద్ర వేయకుండా అట్టిపెట్టుకున్నారు. రాజ్యాంగ నిబంధనల ప్రకారం గవర్నర్‌కు బిల్లులను ఆమోదించటం తప్ప మరో అవకాశం ఏదీ లేదు. అలా చేసే బదులు గవర్నర్ ఈ బిల్లులు అన్నింటిని రాష్ట్రపతి పరిశీలనకు పంపించారు. గవర్నర్ అనుసరించిన ఈ చర్య 'నిజాయితీతో కూడింది కాదని' కోర్టు తేల్చి చెప్పింది. చట్ట ప్రకారం ఆయన చర్య తప్పు అని తీర్పు చెప్పింది. కోర్టు ఇంకాస్త ముందుకు వెళ్లి ఈ పది బిల్లులకు ఆమోదం లభించినట్టే భావించాలని కూడా తీర్పులో ప్రకటించింది. రాజ్యాంగం 200 అధికరణంలోని వివిధ నిబంధనల ప్రకారం గవర్నర్ నిర్ణయం తీసుకోవడానికి పాటించవలసిన కాల వ్యవధిని కూడా నిర్దేశించింది. ఒక బిల్లుకు ఆమోద ముద్ర వేయడం లేదా శాసన సభకు తిప్పి పంపడం అన్నది మూడు మాసాలలోగా జరగాలని కాలవ్యవధి ప్రకటించింది. అలా తిప్పి పంపిన బిల్లును గనుక శాసనసభ మళ్లీ ఆమోదించి గవర్నర్‌కు వెనక్కు పంపితే ఆమోద ముద్ర వేయవలసి ఉంటుంది. గవర్నర్ ఒక నిర్ణయం తీసుకునే విషయమై రాజ్యాంగం లోని అస్పష్టతను ఈ ఆదేశాల ద్వారా సుప్రీంకోర్టు భర్తీ చేసింది. రాష్ట్రపతి పరిశీలన నిమిత్తం పంపే విషయమై కూడా కోర్టు సకాలంలో సాహసోపేతమైన ఆదేశం ఇచ్చింది. కేంద్ర ప్రభుత్వం రాజకీయ లక్ష్యాలు నెరవేర్చుకోవడానికి ఉపయోగించుకునే రాజ్యాంగ సాధనాల్లో ఒకటిగా ఇప్పుడు ఈ ప్రక్రియ ఉంటుంది. గవర్నర్లు బిల్లును రాష్ట్రపతి పరిశీలన కోసం పంపించడం, తర్వాత కేంద్రం హుకుంల ప్రకారం నడుచుకోవడం దాని చేతుల్లో ఒక పనిముట్టుగా మారింది. కేరళ పోరాటం ఈ తీర్పు కేవలం తమిళనాడుకే కాకుండా అన్ని రాష్ట్రాలకు ఒక విజయం. కేరళ, కర్ణాటక, పంజాబ్, తెలంగాణ, పశ్చిమ బెంగాల్ వంటి రాష్ట్రాల శాసనసభలు ఆమోదించిన బిల్లులకు ఆమోద ముద్ర వేయకుండా గవర్నర్లు తొక్కి పడుతున్నారు. కేరళ మాజీ గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్ ఖాన్ ఇదేవిధంగా తొక్కి పట్టిన విషయమై ఆ రాష్ట్ర ప్రభుత్వం కూడా రిట్ పిటిషన్ వేసింది. ఏప్రిల్ 8న తమిళనాడు పిటిషన్‌పై తీర్పు రాగానే కేరళ ప్రభుత్వ న్యాయవాది తమ పిటిషన్ కూడా అదే ధర్మాసనం విచారించాలని కోరారు. అయితే రాష్ట్రపతి ఏ నిర్ణయం తీసుకోకుండా అట్టిపెట్టినందున కేరళ అభ్యర్థనను సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఆమోదించలేదు. దాన్ని మే 13న విచారణకు నిర్ణయించారు. కేరళ గవర్నర్ ఇదేవిధమైన చర్యలకు పాల్పడ్డారు. కనుక కేరళ పిటిషన్ కూడా ఇదే ధర్మాసనం విచారించి ఉంటే మరింత బాగుండేది. కేంద్ర ప్రభుత్వం ఈ చారిత్రాత్మకమైన తీర్పుకు అనుగుణంగా కట్టుబడి వ్యవహరించాల్సి ఉంటుంది. గవర్నర్లు రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరించేలా పురికొల్పడం మానుకోవాలి. కేరళకు కొత్తగా వచ్చిన గవర్నర్ అప్పుడే సుప్రీంకోర్టు తీర్పును 'రాజ్యాంగ అతిక్రమణ'గా అభివర్ణించారు. ఈ విషయమై రాజ్యాంగ ధర్మాసనం వినాలనే కోర్కెలు కూడా వినిపిస్తున్నాయి. ఈ తీర్పును వమ్ము చేసేందుకు జరుగుతున్న అలాంటి ప్రయత్నాలన్నిటిని అడ్డుకోవాలి. రాష్ట్రాల హక్కులను కాలరాస్తూ విపరీత కేంద్రీకరణ దిశలో సాగుతున్న పోకడలకు వ్యతిరేకంగా జరిగే పోరాటంలో ఇదొక మైలురాయి వంటి తీర్పు. రాజ్యాంగ సమాఖ్య సూత్రాలను కాపాడుకోవడానికి సకల ప్రయత్నాలు జరగాల్సిందే.

## కులవివక్ష అంతానికి రోహిత్ వేముల చట్టం

న్యూఢిల్లీ : విద్యా వ్యవస్థలో కుల వివక్షను అంతం చేయడానికి రోహిత్ వేముల పేరుతో ఒక చట్టం తీసుకురావాలని కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ కోరారు. ఈ మేరకు సిద్ధరామయ్యకు ఈ నెల 16న రాసిన లేఖను ఆయన తాజాగా ఎక్స్‌లో షేర్ చేశారు. ఈ సందర్భంగా అంబేద్కర్ ఎదుర్కొన్న కుల వివక్షను రాహుల్‌గాంధీ గుర్తు చేశారు. 'ఒకసారి అంబేద్కర్, ఆయన బంధువులు ఎడ్లబండిపై ప్రయాణం చేస్తూ ఆకలితోనే నిద్రపోవాల్సి వచ్చింది. వారి దగ్గర పుష్కలంగా ఆహారం ఉన్నా నీళ్లు దొరకని కారణంగా ఆ ఆహారాన్ని వాళ్లు తినలేకపోయారు. అంటరానివారి పేరుతో వారికి నీళ్లు దొరకలేదు' అని రాహుల్ గుర్తు చేశారు. పాఠశాల జీవితంలోనూ అంబేద్కర్ అనేక అవమానాలను, వివక్షలను ఎదుర్కొన్నారని రాహుల్‌గాంధీ పేర్కొన్నారు. 'ఇప్పటికీ మన విద్యావ్యవస్థలో దళిత, ఆదివాసీ, ఒబిసిలకు చెందిన లక్షలాది మంది విద్యార్థులు క్రూరమైన వివక్షను ఎదుర్కోవలసి రావడం సిగ్గుచేటు' అని రాహుల్‌గాంధీ చెప్పారు. కాబట్టి రోహిత్ వేముల చట్టాన్ని చేయాలని కర్ణాటక ప్రభుత్వాన్ని కోరుతున్నానని లేఖలో రాహుల్ తెలిపారు.

# వ్యవసాయాన్ని ముంచనున్న సోలార్ ప్రాజెక్టులు!

విద్యుత్ లేని ఆధునిక సమాజాన్ని ఊహించలేము. నిత్య జీవితంలో విద్యుత్ వాడకం పెరుగుతున్నది. దానికి తగ్గట్టుగా ఉత్పత్తి పెరగాలి. శాస్త్ర విజ్ఞాన పరిశోధనల ఫలితంగా గాలి, సూర్యరశ్మి, అణుశక్తితో విద్యుత్ ఉత్పత్తి జరుగుతుంది. దేశంలో ఉత్పత్తి అవుతున్న విద్యుత్‌లో 72 శాతం బొగ్గుతో తయారయ్యేది. ఇది చాలా ఖర్చుతో కూడుకోవడమే కాక, పర్యావరణాన్ని కూడా దెబ్బతీస్తుంది. అందుకే గ్రీన్ ఎనర్జీని ప్రోత్సహిస్తున్నామని ప్రభుత్వాలు చెబుతున్నాయి. అందుకు ఎవరికీ అభ్యంతరం లేదు. అయితే ఈ గ్రీన్ ఎనర్జీ పేరుతో వ్యవసాయాన్ని బలి పెట్టడాన్ని ప్రశ్నించాలి. గ్రామీణ వ్యవస్థను తీవ్రంగా ఛిద్రం చేసే ఈ సోలార్ ఉత్పత్తి రాష్ట్రాభివృద్ధికా? కార్పొరేట్ల కోసమా? తక్కువ ఖర్చుతో ఉత్పత్తి అయ్యే గాలి, సూర్యరశ్మి విద్యుత్‌ను ప్రభుత్వం ఉత్పత్తి చేయకుండా ప్రైవేట్ కంపెనీలకు అప్పగించడం మోడీ పాలనా కాలంలో భారీగా పెరిగింది. అదానీ, అంబానీ, టాటా, బిర్లా లాంటి అతి పెద్ద కార్పొరేట్ కంపెనీలు సోలార్ విద్యుత్ ఉత్పత్తిలోకి వచ్చి, కేంద్ర ప్రభుత్వ అండదండలతో రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చి తమకు అనుకూలంగా విధానాలను అమలు చేయించుకునే స్థితికి చేరాయి. ఆంధ్ర రాష్ట్రాన్ని తమ ప్రయోగశాలగా మార్చుకున్నాయి. రాష్ట్రంలో వెనుకబడిన రాయలసీమ, ప్రకాశం జిల్లాల్లో సోలార్ విద్యుత్ ఉత్పత్తి చాటున లక్షల ఎకరాల భూములను ఈ కంపెనీలు కొనడం లేదా లీజు పద్ధతుల్లో స్వాధీనం చేసుకుంటున్నాయి. వ్యవసాయాన్ని ముంచేందుకు ఈ సోలార్ కంపెనీలు సిద్ధమవుతున్నాయి.

ప్రజల జీవితాలను ఛిద్రం చేసే కరువును కూడా 'కొందరు' ప్రేమిస్తారని చాలా సంవత్సరాల క్రితం ప్రముఖ జర్నలిస్టు పాలగుమ్మి సాయినాథ్ చెప్పారు. కరువును అవకాశంగా తీసుకుని పెద్ద ఎత్తున అవినీతికి, అక్రమాలకు పాల్పడే అధికారులు, పేదలకు ఇచ్చే బియ్యం అమ్ముకుని కార్లు, బంగ్లాలు కొనే రాజకీయ నాయకులు, కరువు పనుల పేరుతో చేయని పనులకు బిల్లులు పెట్టుకుని కొల్లగొట్టే కాంట్రాక్టర్లు కరువును ప్రేమిస్తారని ఆయన పరిశోధనాత్మకంగా విశ్లేషించారు. ప్రస్తుతం కార్పొరేట్ కంపెనీలు, ప్రభుత్వాలు కరువును ప్రేమిస్తున్నాయి. కరువు నుండి ప్రజలను కాపాడాల్సిన ప్రభుత్వాలు సోలార్ విద్యుత్ ఉత్పత్తి ద్వారా కార్పొరేట్ కంపెనీలను పెంచి పోషిస్తున్నాయి. భూముల నుండి రైతులను ఖాళీ చేయిస్తున్నాయి. రాయలసీమ, ప్రకాశం జిల్లాల్లో సగటు వర్షపాతం తక్కువగా వుంటుంది. అందువల్ల వేడి ఎక్కువగా వుంటుంది. సంవత్సరంలో సుమారు 324 రోజులు సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేసుకునే అవకాశం ఈ ప్రాంతంలో వుంది. ఇక్కడి పగటి వేడి, రాత్రి, పగలు వీచే గాలులు విండ్ మిల్, సోలార్ విద్యుత్ ఉత్పత్తికి అత్యంత అనుకూలంగా వున్నాయి. అందువల్ల సోలార్, గాలిమరల విద్యుత్ ఉత్పత్తి గత పది సంవత్సరాల్లో ఈ జిల్లాల్లో భారీగా పెరిగింది. అనంతపురం జిల్లాలో 2022-23 నాటికి డిస్కమ్ (డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ లిమిటెడ్) పరిధిలో 3,755.26 మెగావాట్ల సోలార్ విద్యుత్, 3,693.55 మెగావాట్ల గాలిమరల విద్యుత్ ఉత్పత్తి అవుతుంది. రాష్ట్రంలో ఉత్పత్తి అవుతున్న సోలార్ విద్యుత్‌లో 89 శాతం అనంతపురం, కర్నూలు, కడప జిల్లాల్లోనే తయారవుతుంది. అనంతపురం జిల్లాలో 43 శాతం, కర్నూలు 28, కడప 18 శాతం సోలార్ ఉత్పత్తి అవుతుంది. నీటి పంపింగ్ ద్వారా విద్యుత్‌ను ఉత్పత్తి చేసే ఐదు హైడ్రో గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులను కూడా ఉమ్మడి అనంతపురం, కర్నూలు, కడప జిల్లాల్లోనే ఏర్పాటు చేస్తున్నారు. గత వైసిపి ప్రభుత్వం, ప్రస్తుత టిడిపి కూటమి ప్రభుత్వం జరిపిన అన్ని మంత్రివర్గ సమావేశాలు ఈ ప్రాంత భూములను సోలార్, విండ్ మిల్ కంపెనీలకు కేటాయించా యంటే కరువును వారు ఎంతగా ప్రేమిస్తున్నారో తెలుస్తుంది. ప్రస్తుతం రాష్ట్రంలో ఉత్పత్తి అవుతున్న సోలార్, గాలిమరల విద్యుత్ ప్రాజెక్టులు కాకుండా అదనంగా మరో 38 గిగావాట్ల విద్యుత్‌ను సోలార్ ద్వారా ఉత్పత్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళిక రూపొందించింది. ఒక గిగావాటు సోలార్ విద్యుత్ ఉత్పత్తి కావాలంటే 5 వేల ఎకరాలు కావాలి. అంటే 38 గిగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి 1,90,000 ఎకరాలు భూమి కావాలి. ఇందుకోసం కర్నూలు జిల్లాలో 31,450 ఎకరాలు, అనంతపురం జిల్లాలో 29,983, కర్నూలు జిల్లాలో 29,549, ప్రకాశం జిల్లాలో 9,630 ఎకరాలు మొత్తం 1,00,612 ఎకరాల సర్వే పూర్తి చేశారు. ఇందులో అదానీ కంపెనీకి 75,000 ఎకరాలు, అంబానీ కంపెనీకి 46,555 ఎకరాల భూమిని ఇవ్వనున్నారు. ఇది కాకుండా అనంతపురం జిల్లా రాయదుర్గం నియోజకవర్గంలో 10 వేలు, కళ్యాణదుర్గంలో 15 వేలు, పుట్టపర్తిలో 15 వేలు, రాప్తాడులో 5 వేల ఎకరాలు సేకరించనున్నారు. ఈ రకంగా భూములు సేకరించడాన్ని ప్రతిపక్షంలో వున్నప్పుడు విమర్శించిన తెలుగుదేశం ప్రస్తుతం అదే ఒప్పందాలను కొనసాగిస్తూ భూ సేకరణకు సిద్ధపడింది.



సోలార్ కంపెనీలు ప్రారంభ రోజుల్లో భూములను కొనుగోలు చేసి విద్యుత్ ప్రాజెక్టులు ఏర్పాటు చేసేవారు. భూముల ధరలు పెరగడంతో పాటు కంపెనీలు కావాలనుకున్నంత భూమి ఒకే చోట సమీకరించుకోవడం కంపెనీలకు కష్టమైంది. దీంతో లీజు ఒప్పందాలు అని కంపెనీలు, ప్రభుత్వాలు కలిసి కొత్త అవతారం ఎత్తాయి. రెవిన్యూ శాఖ మరియు ఎన్.ఆర్.ఇ.డి.సి.ఎ.పి (న్యూ అండ్ రెన్యూవబుల్ ఎనర్జీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్) ద్వారా ప్రభుత్వం ఈ కంపెనీలకు సంపూర్ణంగా తోడ్పడుతున్నది. పంటలు పండకపోవడం, పండిన పంటలకు గిట్టుబాటు ధరలు లేకపోవడంతో ఇప్పటికే కరువు జిల్లాల రైతులు వ్యవసాయం మీద విశ్వాసాన్ని కోల్పోయారు. నిరాశ, నిస్పృహలతో ఈ సోలార్ కంపెనీలకు లీజుకు ఇవ్వడానికి పోటీలు పడుతున్నారు. రైతులకు సాగునీరు ఇచ్చే అవసరం, పంట నష్టపరిహారాలు ఇవ్వాల్సిన అవసరం, గిట్టుబాటు ధరలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలకు లేకుండా పోతుంది. అందుకే పాలకులు వ్యవసాయ వినాశకరమైన ఈ విధానాన్ని పెంచిపోషిస్తున్నారు. ఎకరాకు రూ.30 వేలు లీజు, 30 సంవత్సరాల వరకు అని కంపెనీలు ఒప్పందాలు చేసుకుంటున్నాయి. అధికార పార్టీల ఎం.ఎల్.ఏ లు, ఎంపీలు, స్థానిక పలుకుబడి కలిగిన నాయకులు రైతులను మభ్యపెడుతూ భూములు లీజుకు ఇచ్చేటట్లు ఒప్పిస్తున్నారు. రైతుల్లో వున్న సందేహాలు తీర్చకుండానే పెద్ద రైతులు భూములు ఇచ్చారని చెబుతూ మానసిక ఒత్తిళ్ళను పెంచి ఒప్పందాలు చేసుకుంటున్నారు. ఈ లీజు ఒప్పంద పత్రాలు ఇంగ్లీషులో వుండడమే కాక, కనీసం 20-30 పేజీలు వుంటున్నాయి. ఇందులో వారు ఏం రాసుకున్నారో రైతులకు తెలిసే అవకాశం తక్కువ. కంపెనీలు రైతులతో చేసుకుంటున్న ఈ ఒప్పందాల్లో ప్రభుత్వ బాధ్యత ఏమిటో స్పష్టంగా లేకపోవడం అనేక సందేహాలను కలిగిస్తుంది. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి లీజు మొత్తాన్ని పెంచుతామని కంపెనీలు అంటున్నాయి. ఒకవేళ లీజు మొత్తం సకాలంలో ఇవ్వకపోయినా, పెంచకపోయినా కోర్టుకు వెళ్లవచ్చు అని ఈ పత్రాల్లో రాశారు. కంపెనీ కేంద్ర కార్యాలయం ఎక్కడ వుంటే ఆ ప్రాంత కోర్టులో కేసు వేసుకోవాలని ఇందులో వుంది. ఉదాహరణకు అనంతపురం జిల్లా వజ్రకరూరు మండలంలో లీజు ఒప్పందం చేసుకున్న 'అక్మే (ఎ.సి.ఎం.ఇ) ఉర్జా ఒన్' అనే కంపెనీ కేంద్ర కార్యాలయం హర్యానాలోని గుర్గావ్‌లో వుంది. ఈ కంపెనీపై వివాదం వస్తే సాధారణ రైతు అక్కడికి వెళ్లి కేసు వేయాల్సి వుంటుంది. ఇది ఆచరణ సాధ్యమేనా? లీజుకు ఇచ్చిన రైతు ఆ భూమిని అమ్మినా లేదా వాటాలుగా పంచుకున్నా కొన్నవారు లేదా వాటాదారులు భూమిని స్వాధీనం చేసుకోవడానికి వీలులేదు. కొత్త భూ యజమాని కూడా పాత ఒప్పందానికే కట్టుబడి వుండాలి. వందల మంది రైతుల నుండి తీసుకున్న వేల ఎకరాల భూమిని కంపెనీలు పూర్తిగా చదును చేస్తాయి. హద్దులు చెదిరిపోతాయి. 30 సంవత్సరాల తర్వాత ఎవరి భూమి ఎక్కడుందో గుర్తు పట్టడం అసాధ్యమవుతుంది. 30 సంవత్సరాలు భూమికి దూరమైన వ్యవసాయదారులు తిరిగి వ్యవసాయం చేయడం సాధ్యం కాదు. కావున తమ భూములను కంపెనీలకు అమ్మడం అనివార్యంగా మారుతుంది. ఈ రకంగా వెనుకబడిన జిల్లాల్లోని లక్షల ఎకరాల భూమి ఇలా కొన్ని కంపెనీల చేతుల్లోకి వెళ్ళి లక్షలాది రైతులు నిరాశ్రయులుగా మారతారు. గ్రామీణ వ్యవస్థ ధ్వంసం అవుతుంది. పైనుండి నీటిని యంత్రాల మీదకు వేగంగా పడేటట్టు చేసి విద్యుత్‌ను ఉత్పత్తి చేయడం పాత పద్ధతి. కొత్త సాంకేతికతను ఉపయోగించి కింద నుండి పైకి నీటిని కొట్టేలా వేగంతో విద్యుత్‌ను ఉత్పత్తి చేయడం ఈ హైడ్రో విద్యుత్ ఉత్పత్తి పద్ధతి. దీని కోసం నీరు కావాలి. కరువు జిల్లాల్లో నీటి వనరులే తక్కువ. ఉన్న కొద్దిపాటి నీటి వనరుల నుండి హైడ్రో విద్యుత్ కంపెనీలకు నీటిని కేటాయిస్తున్నారు. తీవ్ర కరువు వున్న శ్రీసత్యసాయి జిల్లాలో చిత్రావతి నది నుండి అదానీ హైడ్రో కంపెనీకి ఒక టి.ఎం.సి నీటిని కేటాయించారు. అనంతపురం జిల్లా శింగనమల చెరువుకు హంద్రీ నీవా కాలువ నుండి ఒక టి.ఎం.సి నీటిని గత ప్రభుత్వం కేటాయించింది. ఇది తమ ఘనత అని వైసిపి, టిడిపి పోటీలు పడి ప్రచారం చేసుకున్నాయి. అయితే కేటాయించిన ఈ ఒక్క టి.ఎం.సి నీటిని అక్కడ నిర్మిస్తున్న హైడ్రో ప్రాజెక్టుకు కేటాయించారు. ప్రతి సంవత్సరం తప్పనిసరిగా ఈ హైడ్రో కంపెనీలకు నీటిని ఇస్తామని ప్రభుత్వాలు ఒప్పందాలు చేసుకున్నాయి. అంటే రైతుల భూములను, గ్రామ చెరువులను ఎండబెట్టి అయినా ఈ కంపెనీకి నీరు ఇస్తారు.

# గుజరాత్‌లో బిజెపిని ఓడించి తీరుతాం

### కొత్త నాయకత్వాన్ని తీసుకుని వస్తాం
### మా వ్యూహాలు మాకున్నాయి: రాహుల్

**అహ్మదాబాద్,ఏప్రిల్19(జై భీమ్ న్యూస్) :**

రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్, బీజేపీని ఓడించగలిగే సత్తా ఒక్క కాంగ్రెస్ పార్టీకి మాత్రమే ఉందని, గుజరాత్‌లో కాంగ్రెస్ పార్టీ నైతిక్థస్థైర్యం కోల్పోయినట్టు కనిపిస్తున్న పుటికీ రాష్ట్రంలో బీజేపీని ఓడిస్తామని పార్టీ సీనియర్ నేత,లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. గుజరాత్‌కు చెందిన ఓ వార్తాసంస్థతో మాట్లాడుతూ...ఆర్‌ఎస్‌ఎస్, బీజేపీని ఒక్క కాంగ్రెస్ మాత్రమే ఓడించగలదనే విషయం ప్రజలకు తెలుసునన్నారు. కాంగ్రెస్‌లో అంతర్గత మార్పులు చేపట్టాల్సిన అవసరాన్ని తాము గుర్తించామని చెప్పారు. దీనిపై జిల్లాలకు చెందిన సీనియర్ నేతలను తాను కలుసుకున్నానని, చక్కటి చర్చలు జరిగాయని తెలిపారు. పార్టీలోని అంతర్గత సవాళ్లను పరిష్కరించేందుకు రాష్ట్రంలో కొత్త నాయకత్వాన్ని పరిచయం చేస్తామని చెప్పారు. ఇటీవల రాహుల్ గాంధీ మోడాసాలో జరిగిన కాంగ్రెస్ జిల్లా కార్యకర్తల సదస్సులో పాల్గొన్న సందర్భంగా ఇదే విషయం స్పష్టం చేశారు. పార్టీ వ్యూహాలను వివరిస్తూ కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. గుజరాత్‌లో పార్టీని పునర్వవస్థీకరించేందుకు తీసుకుంటున్న చర్యలను రాహుల్ ప్రస్తావిస్తూ, దీనిపై చాలా నెలలుగా పార్టీ సీనియర్ నేతలు, పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేతో చర్చలు జరుగుతున్నాయని చెప్పారు. ఇప్పుడు జరుగుతున్న పోరాటం కేవలం రాజకీయం పోరాటం కాదని, సైద్ధాంతిక పోరాటమని అన్నారు. నాయకుల మధ్య పోటీ వినాశకరమని, నిర్మాణత్మకం కాదని నేతలు తనకు చెప్పారని అన్నారు. పార్టీలో నాయకత్వ సవాళ్లను గురించి మాట్లాడుతూ, గుర్రాలలో రెండు రకాలు ఉంటాయని, ఒకటి రేసులకు ఉద్దేశించినవని, రెండో రకం పెళ్లిళ్లకు ఉద్దేశించినవని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కొన్నిసార్లు వెడ్డింగ్ హార్స్‌లను రేసులకు, రేసింగ్ హార్స్‌లను పెళ్లిళ్లకు పంపుతున్నట్టు నాయకులు తన దృష్టికి తెచ్చారని చెప్పారు. సరైన నేతలకు సరైన బాధ్యతలు అప్పగించాల్సిన అవసరం ఉందని రాహుల్ అన్నారు.

# మస్క్‌తో ప్రధాని మోడీ ఫోన్ భేటీ



న్యూఢిల్లీ : ప్రధాని నరేంద్ర మోడీ శుక్రవారం ప్రపంచ కుబేరుడు, టెస్లా, స్పేస్ ఎక్స్ సిఇఒ ఎలాన్ మస్క్‌తో టెలిఫోన్ సంభాషణ జరిపారు. టెక్నాలజీ, సృజన రంగాల్లో భారత్, అమెరికా మధ్య సహకారం పటిష్ఠతలో పరస్పర ఆసక్తిని ఉభయులూ పునరుద్ఘాటించారు. భారతీయ విద్యుత్ వాహన విపణిలో ప్రవేశానికి టెస్లా అవకాశాలను అన్వేషిస్తున్నట్లు భావిస్తున్న సమయంలో ఉభయుల మధ్య టెలిఫోన్ సంభాషణ చోటు చేసుకున్నది. ఈ సంవత్సరం మొదట్లో వాషింగ్టన్ డిసిలో తమ గత సమావేశం నేపథ్యంలో ఉభయులూ విస్తృత శ్రేణి అంశాలపై చర్చించారు. తాము వివిధ అంశాలపై చర్చించినట్లు మస్క్‌తో సంభాషణ అనంతరం ప్రధాని మోడీ 'ఎక్స్' పోస్ట్‌లో తెలియజేశారు. 'ఎలాన్ మస్క్‌తో మాట్లాడాను. ఈ ఏడాది మొదట్లో వాషింగ్టన్ డిసిలో మా భేటీలో ప్రస్తావించిన విషయాలు సహా వివిధ అంశాల గురించి చర్చించాను. టెక్నాలజీ, సృజన రంగాల్లో సహకారానికి గల అపార అవకాశాలను మేము చర్చించాం' అని ఆయన తెలిపారు. 'ఆ రంగాల్లో యుఎస్‌తో మా భాగస్వామ్యాలను ముందుకు తీసుకుపోవడానికి భారత్ నిబద్ధమై ఉంది' అని మోడీ తెలియజేశారు. ప్రధాని మోడీ గత ఫిబ్రవరిలో తన రెండు రోజుల యుఎస్ పర్యటనలో ఎలాన్ మస్క్‌తో భేటీ అయ్యారు. ఆయన తన ముగ్గురు పిల్లలు ఎక్స్, స్ట్రైడర్, అజూరెలతో కలసి మోడీని కలుసుకున్నారు. ఆ సమావేశంలో ప్రధాని మోడీకి మస్క్ ఒక స్టార్‌షిప్ షట్కోణ ఉష్ణకవచ రేకును కానుకగా ఇచ్చారు. రానున్న మాసాల్లో ముంబయి సమీపంలో ఒక రేవుకు కొన్ని వేల కార్లను నౌకారవాణా చేయడం ద్వారా భారతీయ విపణిలోకి ప్రవేశించేందుకు టెస్లా సన్నద్ధం అవుతున్నట్లు సమాచారం. బ్లూమ్‌బెర్ నివేదిక ప్రకారం, ఈ ఏడాది మూడవ త్రైమాసికంలో ముంబయి, ఢిల్లీ, బెంగళూరులలో తమ అమ్మకాలు ప్రారంభించాలని టెస్లా యోచిస్తోంది.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

# జిల్లాలోని అర్హులైన దళితులందరికీ డబుల్ బెడ్ రూమ్స్ ఇవ్వాలి

**కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం(కెవిపిఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**



జిల్లా నగరంలోని పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ప్రతి ఇల్లు లేని దళిత కుటుంబానికి ఇవ్వాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్ డిమాండ్ చేశారు. శనివారం రోజున కెవిపిఎస్ జిల్లా ముఖ్య నాయకుల సమావేశం జిల్లా ఆఫీసు రామ్ నగర్ లో జిల్లా అధ్యక్షులు ఓరుగంటి సాంబయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి హాజరైన మంద సంపత్ మాట్లాడుతూ వేల సంవత్సరాలుగా అంటరానితనానికి, అణిచివేతకు గురవుతూ ఊరికి దూరంగా బ్రతుకుతున్న దళితులకు నేటి ఆధునిక సమాజంలో కూడా సువిశాల ఈ భారత దేశంలో కనీసం ఉండడానికి నిలువ నీడలేని పరిస్థితులు ఉన్నాయని, కూడు, గూడు అయినా నిత్యవసర సౌకర్యాలు కల్పిస్తామని స్వాతంత్రం వచ్చినప్పటి నుండి అనేక రాజకీయ పార్టీలు తమ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటిస్తూ దళితుల ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చాక ఎన్నికల హామీలను తుంగలో తొక్కుతున్నాయని, ఏ పార్టీ అయినా దళితుల పట్ల సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నాయని, ఈ హనుమకొండ నగరంలో ఇల్లు లేనటువంటి దళితులు చాలా వివక్షతలను ఎదుర్కొంటూ దినదిన గండంగా కాలం గడుపుతున్నారని, ఈ నగరంలో ఇంటి అద్దెకు వెళ్లగా కులం పేరుతో ఇంటి అద్దెలు కూడా దొరకడం లేదని, కుటుంబ సభ్యులలో ఎవరైనా మరణిస్తే అద్దె ఇంటి యజమానులు రానివ్వడం లేదని దీనివలన తీవ్రమైన మానసిక వేదనకు దళితులు గురవుతున్నారని, గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఇల్లు లేనటువంటి ప్రతి కుటుంబానికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టిస్తామని హామీ ఇచ్చి పూర్తయిన వాటిని కూడా పంచకుండానే మరోసారి ఎన్నికలకు వెళ్లి ప్రజల చేతిలో చావు దెబ్బతిందని, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం అయినా ఈ నగరంలో ఇప్పటికే పూర్తయినటువంటి ఏషియన్ శ్రీదేవి మాల్ దగ్గర గల డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అక్కడ గుడిసెలు వేసుకుని నివసిస్తున్న జితేందర్ సింగ్ కాలనీవాసులకు ఎలాంటి షరతులు లేకుండా 100% అర్హులైన వీరికి తక్షణమే కేటాయించాలని, అలాగే న్యూ శాయంపేటలో పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఇంటి స్థలం లేనటువంటి ప్రతి దళిత కుటుంబానికి ఫస్ట్ కేటాయించాలని, కమలాపూర్ మండల కేంద్రంలో పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ లను కూడా దళితులకే కేటాయించాలని, రెక్కల కష్టంపై ఆధారపడి జీవించే దళితులకు ఇంటి అద్దెలు కట్టడం మరింత భారంగా మారిందని, పైగా అవమానాలు గురవుతూ తీవ్ర ఇబ్బందులు పడుతున్న దళితులకు ప్రభుత్వం ఆత్మగౌరవం నిలబెట్టేందుకు వెంటనే వారికి డబుల్ బెడ్రూంలో కేటాయించాలని లేనిచో జిల్లాలోని అర్హులైన దళితులందరినీ ఐక్యం చేసి కేవీపీఎస్ ఆధ్వర్యంలో రాజీలేని ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు దూడపాక రాజేందర్, సహాయ కార్యదర్శి గడ్డం అశోక్, కెవిపిఎస్ వ్యవస్థాపక జిల్లా నాయకులు మంద మల్లేశం పాల్గొన్నారు.

# నూతన భూ చట్టంతో భూ సమస్యలు పరిష్కారం

**వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**
**హనుమకొండ వడ్డేపల్లి సమీపంలోని వీఆర్ బాంక్వెట్ హాల్ లో హనుమకొండ మండల స్థాయి భూభారతి చట్టం, రైతుల చుట్టం అవగాహన సదస్సు**
**సదస్సులో పాల్గొన్న ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, ఇతర అధికారులు**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**



నూతన భూ చట్టం భూభారతి ద్వారా భూసమస్యలు పరిష్కారమవుతాయని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. రైతుల సమస్యలను తెలుసుకునేందుకు, భూ భారతి చట్టం ద్వారా భూ సమస్యలు పరిష్కారం గురించి తెలియజేసేందుకే భూ భారతి చట్టం అవగాహన సదస్సును నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. వడ్డేపల్లికి చెందిన రైతుల సమస్యలను పరిష్కరించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ముందుకెళ్తున్నట్లు పేర్కొన్నారు. ధరణి పోర్టల్ వచ్చిన తరువాత రైతులు, భూ యజమానులు ఇబ్బందులు పడ్డారని, ఆ ఇబ్బందులను తీసేయడానికే ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చిందన్నారు. 26డివిజన్లలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని అన్నారు. అభివృద్ధి చేస్తుండగా సహకరించాలని కోరారు. డివిజన్లను అభివృద్ధి చేయడానికి తనతో పాటు అధికారులను వెంట తీసుకెళ్తూ అక్కడి సమస్యల పరిష్కారం కోసం చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరిం చేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన చట్టం భూభారతి ద్వారా భూ సమస్యలు పరిష్కారం అవుతాయా న్నారు. రాష్ట్రంలో భూసమస్యల పరిష్కరిం చేందుకు రైతులు, ప్రజలు, మేధావుల అభిప్రాయాలు, సూచనలతో భూభారతి చట్టాన్ని ప్రభుత్వం రూపొందించిందన్నారు. పేదల సంక్షేమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేసిందన్నారు. జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన భూభారతి చట్టం ద్వారా సమస్యలు పరిష్కరించుకునే అవకాశం లభిస్తుందన్నారు. రైతులు భూ యజమానులు ఏవైనా సమస్యలు పరిష్కరించుకునే అవకాశం ధరణిలో లేదని, కానీ ప్రభుత్వం తీసుకువచ్చిన భూభారతి చట్టంలో సమస్యలు, అభ్యంతరాలు తెలియజేసే అవకాశం కల్పించిందన్నారు. రైతులు, భూ యజమానులు భూభారతి చట్టం ద్వారా తమ భూ సమస్యలు పరిష్కరించుకోవాలని అన్నారు. తమ సమస్యలను హెల్ప్ డెస్క్ లో అందజేయవచ్చన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా భూభారతి చట్టంలోని అంశాలను ముద్రించిన గోడప్రతులను ఆవిష్కరించారు. రైతులు జిల్లా కలెక్టర్ ప్రావీణ్యను శాలువాతో సత్కరించారు. కాగా హనుమకొండ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు, భూ యజమానులు, ప్రజలు తమతమ భూసమస్యలు, వాటి పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని ఈ అవగాహన సదస్సులో అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. రైతులు, భూయజమానులు అడిగిన ప్రశ్నలకు భూభారతి చట్టం ద్వారా వాటికి ఉన్న పరిష్కారాలను తెలియజేస్తూ హనుమకొండ ఆర్డీఓ రాథోడ్ రమేష్ సమాధానాలిచ్చారు. భూభారతి చట్టంలోని మార్గదర్శకాలను ఆర్డీవో చదివి వినిపించారు. చట్టంలోని వివరాలను తెలియజేసే కరపత్రాలను రైతులు, భూ యజమానులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, పరకాల ఆర్డీవో డాక్టర్ నారాయణ, హనుమకొండ నాయబ్ తహసీల్దార్ రంజిత్ కుమార్, మండల వ్యవసాయ అధికారి శ్రీలత, ఇతర అధికారులతో పాటు హనుమకొండ మండలంలోని వివిధ గ్రామాల రైతులు, భూయజమానులు తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి చట్టంపై అవగాహన సదస్సు

**వరంగల్ జిల్లా (దుగ్గొండి) జై భీమ్ న్యూస్**

భూభారతి చట్టం 2025 ననుసరించి నర్సంపేట నియోజకవర్గం పరిధిలో శనివారం దుగ్గొండి రైతు వేదికలో ఏర్పాటు చేసిన రైతు అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్ , నర్సంపేట నియోజకవర్గం శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదలు పాల్గొని భూభారతి చట్టం రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంపీ బలరాం నాయక్ మాట్లాడుతూ భూములను రక్షించుకొనుటకు వారసత్వ భూములను తల్లిదండ్రుల అనుమతితోనే అనుభవించే హక్కును కల్పించిందని, ఈ చట్టం ద్వారా ప్రతి ఒక్కరి తల్లిదండ్రులను బాగా చూసుకోవాలని ఎంపీ బలరాం నాయక్ అన్నారు. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ రైతుల సమస్యలు పరిష్కారం కోసమే భూ భారతి అన్నారు. గ్రామాల్లో అన్ని భూముల సమస్యలు త్వరితంగా పరిష్కారం అవుతాయని, ఎమ్మార్వో నుండి రాష్ట్ర రెవెన్యూ కమిషనర్ వరకు సమస్యలు పరిష్కారం అవుతాయని, భూముల సమస్యల పరిష్కారం 80 శాతం తహశీల్దార్ వద్దనే పరిష్కరించబడతాయని,ఆర్డీఓ 15 శాతం కలెక్టర్ 5 శాతం భాద్యతలు ఉంటాయి. లావని పట్టాల భూములను సేద్యం చేసుకొనే రైతుకు హక్కులు కల్పిస్తాం అన్నారు. నామ మాత్రము భూ సమస్యలు క్రమ పద్ధతిలో పరిష్కారం చేస్తాం అన్నారు. ప్రజా పాలన ప్రగతి బాట భూ భారతి చట్టం పట్ల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ1999 పట్టాదారు పాసు బుక్ చట్టం నుండి ఆర్ఓఆర్ చట్టం 2020లో కొన్ని సమస్యలు ఉత్పన్నమైనాయని, అందుకు ప్రజా పాలన ప్రభుత్వం భూభారతి కొత్త ఆర్ఓఆర్ చట్టం 2025 ను తెచ్చిందని అన్నారు. పట్టాదారు పాసు బుక్ ఉంటేనే భూమిపై భలం ఉంటుందని, ధరణి పోర్టర్ నుండి భూ భారతి పోర్టర్ ద్వారా సమస్యలు సత్వర పరిష్కారం అవుతాయి. భూముల పాసు బుక్ లో తప్పులు ఉన్నప్పుడు ఇప్పుడు ఉన్న పోర్టర్ ద్వారా సమస్యలను అప్పీల్ చేసుకోవచ్చునని అన్నారు. ఆర్డీఓ నుండి కలెక్టర్ వద్దకు అప్పీల్ వచ్చి సమస్యలు పరిష్కారం అవుతాయి. సర్వే వ్యవస్థ బలోపేతం చేయాల్సి ఉన్నది. ఈ వ్యవస్థలు బలోపేతం కాగానే పోర్టర్ వ్యవస్థ పూర్తి స్థాయిలో అమలు అవుతాయి. కుటుంబ సభ్యులు భూముల సమస్యలు స్థానిక ఎమ్మార్వో బాదితుల ఇండ్లల్లోకి వచ్చి సమస్యలు పరిష్కారం చేస్తారని అన్నారు. అధికారుల జవాబుదారీ తనంగా ఉండడానికి కొత్త భూ భారతి చట్టం తీసుకురావడం జరిగిందని అన్నారు. పట్టా పాసు బుక్ లో భూమి నక్షా ఉంటుందని, అందుకే భూదార్ కార్డు ఇవ్వనున్నట్లు తెలిపారు. భూముల పట్టాలలో తప్పుల సమరణ కోసం వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ పట్ల సెక్షన్ 7 ప్రకారంగా సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. ఈ నెల 30 వరకు భూభారతి చట్టం పై అవగాహన సదస్సులు నిర్వహించనున్నట్లు వారు అన్నారు. ఈ కార్యక్రమంలో అతను కలెక్టర్ జి సంధ్యారాణి ఆర్టీవో ఉమారాణి, దుగ్గొండి తహసిల్దార్ రవిచంద్ర రెడ్డి దుగ్గొండి మండల ప్రత్యేక అధికారి జి సంగీతలక్ష్మి ఎంపీడీవో అరుంధతి, ఏఎంసి మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ పాల్వాయి శ్రీనివాస్, ప్రజాప్రతినిధులు, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.



# పదవీ విరమణ చేసిన మహిళా హోంగార్డ్ ను సత్కరించిన సీపీ



**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

సుధీర్ఘ కాలం వరంగల్ పోలీస్ కమిషనరేట్ లో హోంగార్డ్ విధులు నిర్వహించి పదవీ విరమణ చేసిన మహిళా హోం గార్డ్ పార్వతి మెహతను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ శనివారం సీపీ కార్యాలయములో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు. భవిష్యత్ లో ఆరోగ్య పట్ల శ్రద్ద వహించాలని సిపి పదవి విరమణ చేసిన హోం గార్డ్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ నాగయ్య, ఆర్ఐ చంద్రశేఖర్ పాల్గొన్నారు.


# డాక్టరేట్ పొందిన బైరి అనుష

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**



కాకతీయ విశ్వవిద్యాలయ బయో టెక్నాలజీ విభాగ పరిశోధకురాలు బైరి అనుష కు విశ్వవిద్యాలయ పరిక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల డాక్తోరాటే ప్రకటించారు, డాక్టర్ బైరి అనుష టిష్యూ కల్చర్, ఫితోకెమికల్ ఎనాలిసిస్ అండ్ ఫార్మసీలోజికల్ స్టడీస్ ఇన్ ఆర్టీమిష్యా నిలగిరికా (క్లార్కెట్), పంపు అనే అంశం పై విభాగ విశ్రాంత సహా ఆచార్యులు డాక్టర్ టి.క్రిస్టోఫర్ రుబెన్ పర్యవేక్షణలో పూర్తీ చేసారు, కరీంనగర్ కు చెందినా డాక్టర్ బైరి అనుషను పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు అబినందించారు.

# తెలంగాణ పోలీస్ వారి కీలక హెచ్చరిక




**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

ఇటీవల జరిగిన కొన్ని అంశాల ఆధారంగా సోషల్ మీడియాపై తీవ్ర స్థాయిలోనే పోలీసులు దృష్టి సారించినట్లు తెలిసింది. 'సోషల్ మీడియాలో పోస్టింగ్స్, రీ పోస్టింగ్స్ చేసేముందు జాగ్రత్త. వ్యక్తిత్వ హననం, ఇతరుల్ని కించపరిచేలా పోస్టులు చేస్తే చర్యలు తప్పవు. శ్రుతిమించిన చేష్టలపై నిఘా ఉంటుందని గ్రహించండి. సోషల్ మీడియాలో ఏదైనా పోస్ట్ చేసేటప్పుడు పరిణామాలను ఆలోచించండి' అంటూ తెలంగాణ పోలీస్ ట్వీట్ చేసింది.

# మాది పోరుగల్లు.. పోరాడి సాధించుకుంటాం

**మేము పోరాడేది మా హక్కుల కోసమే**
**రాజ్యాంగబద్ధంగా పోరాడుతున్నాం**
**న్యాయం జరిగే వరకు పోరాడుతాం**
**వరంగల్ తూర్పు వర్కింగ్ జర్నలిస్టులు**




**వరంగల్ జై భీమ్ న్యూస్**


మాది తెలంగాణ రాష్ట్రం...అందులో పోరాటాలకు గడ్డ అయినా ఓరుగల్లు ముద్దుబిడ్డలం.. పోరాడుతాం.. మా హక్కుల కోసం.. రాజ్యాంగబద్ధంగా పోరాడుతాం.. న్యాయంగా పోరాడుతాం.. అనుకున్నది సాధిస్తాం.. జర్నలిస్టుల చిరకాల కోరిక అయిన డబల్ బెడ్ రూమ్ ఇల్లు సాధించి తీరుతామని వరంగల్ తూర్పు జర్నలిస్టులు ధీమా వ్యక్తం చేశారు. డబల్ బెడ్ రూమ్ సాధనకై దేశాయిపేట లక్ష్మీ మెగా టౌన్షిప్ లోని గత ప్రభుత్వం నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్ల ముందు నిర్వహించిన నిరాహార దీక్ష శనివారం ఆరవ రోజుకు చేరుకుంది. ఈ దీక్షకు పలువురు సంఘీభావం తెలిపారు. జర్నలిస్టులకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చేవరకు తాము కూడా పోరాడుతామని ఈ సందర్భంగా తెలిపారు.


# ప్రణాళికాబద్ధంగా యాసంగి పంట కొనుగోలు చర్యలు

**రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డ సన్న బియ్యం సరఫరా, ధాన్యం కొనుగోలు పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కాలెక్టర్లతో సమీక్షించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్**

ప్రణాళికాబద్ధంగా యాసంగి పంట కొనుగోలు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సన్న బియ్యం సరఫరా, ధాన్యం కొనుగోలు పై పౌరసరఫరాల శాఖ కమిషనర్ డి.ఎస్. చౌహాన్ తో కలిసి జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అదనపు కలెక్టర్ సంధ్యారాణితో కలిసి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, అకాల వర్షాలు కారణంగా రైతులు నష్టపోకుండా నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలని మంత్రి సూచించారు. దేశంలో అత్యధికంగా వరి పంట పండిస్తున్న రాష్ట్రంగా తెలంగాణ ఆవిర్భవించిందని అన్నారు. వానాకాలం పంట కొనుగోలు సజావుగా ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించినందుకు కలెక్టర్లకు, అదనపు కలెక్టర్ లు, పౌర సరఫరాల అధికారులకు, ఇతర సిబ్బందికి మంత్రి అభినందనలు తెలిపారు. వాన కాలం కంటే అదనంగా యాసంగి సీజన్ లో 70 లక్షల మెట్రిక్ టన్నుల దాన్యం కొనుగోలు చేయాల్సి ఉంటుందని మంత్రి తెలిపారు. ధాన్యం కొనుగోలు అంశంపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి ప్రత్యేకంగా మానిటర్ చేయాలని అన్నారు. రైస్ మిల్లర్లు తాళ్ళు, తరుగు పేరు మీద ఎటువంటి కోతలు లేకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరిగేందుకు అధిక ప్రాధాన్యత అందించాలని, దీనికి అనుగుణంగా జిల్లాలలో ఐకెపి, ప్యాక్స్ కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలలో ఎక్కడైనా కొనుగోలు కేంద్రాలలో మౌలిక వస్తువుల కొరత ఉంటే కలెక్టర్లు వాటిని కొనుగోలు చేయవచ్చని మంత్రి తెలిపారు. భారత ఆహార సంస్థ మార్గదర్శకాలు ప్రకారం నూకల శాతం 25 దాటకుండా చూడాలని అన్నారు. ప్రభుత్వం అందించే ధర కంటే అధికంగా అందిస్తే మాత్రమే రైతులు ప్రైవేట్ గా బియ్యం అమ్ముకోవాలని, తక్కువ ధరకు ఎట్టి పరిస్థితుల్లో అమ్మడానికి వీలు లేదని అన్నారు. మన రాష్ట్రంలో అత్యధిక జనాభా దొడ్డు బియ్యం తినడం ఆపేసారని, దీనిని గమనించి రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం 84 శాతం జనాభాకు ఉచితంగా సరఫరా చేసే కార్యక్రమం చేపట్టామని అన్నారు. సన్న బియ్యం సరఫరా పంపిణీ విజయవంతం అవుతుందని, పేదలు, ప్రజలు సన్న బియ్యం సంతోషంతో స్వీకరిస్తున్నారని, 84 శాతం జనాభా ఆహార భద్రతకు సుస్థిరత ఏర్పడిందని అన్నారు. 13 వేల కోట్లు ఖర్చు చేసి 30 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని రేషన్ కార్డుదారులకు ఉచితంగా పంపిణీ చేస్తున్నామని, ప్రభుత్వానికి మంచి పేరు వచ్చేలా చూడాలని అన్నారు. సన్న బియ్యం నాణ్యత పై సామాజిక మాధ్యమాల్లో అక్కడక్కడ వస్తున్న వ్యతిరేక వార్తలను పరిశీలించి తప్పుడు వార్తలైతే వెంటనే ఖండించాలని మంత్రి అధికారులకు సూచించారు. నీటిపారుదల ప్రాజెక్టుల పరిధిలో ఎక్కడైనా త్రాగు నీటి సరఫరా ఇబ్బందులు, కొరత ఎక్కడైనా ఉంటే సమాచారం అందించాలని, వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామని మంత్రి పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా నీటి పారుదల శాఖ అధికారి శంకర్ జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అనురాధ, జిల్లా పౌర సరఫరాల అధికారి కిష్టయ్య, జిల్లా మేనేజర్ సంధ్యారాణి, జిల్లా మార్కెటింగ్ అధికారి సురేఖ, తదితరులు పాల్గొన్నారు.



## ఎస్సీ, ఎస్టీ న్యాయవాదుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య






**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ఎస్సీ,ఎస్టీ న్యాయవాదుల ఆత్మీయ సన్మాన సమ్మేళన కార్యక్రమానికి వరంగల్ పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో గల వివిధ బార్ అసోసియేషన్ల నుండి బార్ ఎలక్షన్లలో గెలిచినటువంటి న్యాయవాదులకు వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య సన్మానం చేశారు. ఈ సందర్భంగా న్యాయవాదుల సమస్యల పై స్పందిస్తూ 41 సిఆర్పిసి విషయంలో పార్లమెంట్ దృష్టికి తీసుకు వెళ్తానని, స్థానికంగా న్యాయవాదులకు కావలసినటువంటి హౌస్ ప్లాట్స్, జూనియర్ న్యాయవాదులకు స్టేపాండ్ లాంటి విషయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి తప్పకుండా అందించేటట్లు చూస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు బైరపాక జయకర్, మాదిగ లాయర్స్ ఫెడరేషన్ జాతి అధ్యక్షులు వీరదాసు వెంకటరత్నం, ఎస్సీ ఎస్టీ న్యాయవాదుల సంఘం ప్రధాన కార్యదర్శి లావుడే సిద్దు నాయక్, హనుమకొండ బార అసోసియేషన్ మాజీ అధ్యక్షులు మాతంగి రమేష్ బాబు, కొండపాకల కృష్ణ, నాగభూషణం, బండి మొగిలి, భాగ్యమ్మ, ముఖేష్, రమేష్ నాయక్ తదితర న్యాయవాదులంతా పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటికి తృటిలో తప్పిన ప్రమాదం

**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**



మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ప్రమాదం తప్పింది. ఇవాళ భూ భారతి చట్టం- 2025 అవగాహన సదస్సు నిమిత్తం నాగర్ కర్నూల్ జిల్లాకు మంత్రి పొంగులేటి, ఎంపీ మల్లు రవి, సంపత్ కుమార్ హెలికాప్టర్ లో వచ్చారు. కలెక్టరేట్ ప్రాంగణంలో ల్యాండింగ్ చేస్తున్న క్రమంలో సిగ్నల్ కోసం బుల్లెట్ ఫైర్ చేయడంతో కింద ఉన్న గడ్డిపై పడి అగ్నిప్రమాదం సంభవించింది. పోలీసులు, ఫైర్ సిబ్బంది అప్రమత్తమై మంటలను ఆర్పివేశారు. దీంతో మంత్రికి ప్రమాదం తప్పింది.

## ద్విచక్ర వాహనాన్ని తప్పించబోయి పల్టీలు కొట్టిన కారు

**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**



వికారాబాద్ జిల్లా మల్కాపూర్ గేటు వద్ద ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. వేగంగా దూసుకొచ్చిన ఓ కారు ముందు వెళ్తున్న ద్విచక్ర వాహనాన్ని తప్పించబోయి రోడ్డుపై బోల్తా పడింది. ఈ క్రమంలో కారు రోడ్డుపై మూడు పల్టీలు కొట్టింది. ఈ సమయంలోనే కారు రెండు ద్విచక్ర వాహనాలను కారు ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో స్కూటీపై ఉన్న తల్లి, కూతుళ్లకు తీవ్ర గాయాలైనట్లు సమాచారం. ఈ ఘటనపై మరింత సమాచారం తెలియాల్సి ఉంది.

## మంత్రి సీతక్కతో కలిసి అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఆత్రం సుగుణక్క

**ఆదిలాబాద్ జిల్లా జై భీమ్ న్యూస్**



ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి సీతక్క శనివారం ఆదిలాబాద్ జిల్లాలో విస్తృతంగా పర్యటించారు. మంత్రి సీతక్కతో కలిసి కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ ఆత్రం సుగుణక్క పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్లో జొన్నల కొనుగోలు కేంద్రం, ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో దివ్యాంగులకు సహాయ ఉపకరణాల పంపిణీ, బోథ్ మండలం ధన్నూర్(బి) గ్రామంలో నూతన వంతెన నిర్మాణం తదితర కార్యక్రమాల్లో మంత్రితో కలిసి సుగుణక్క పాల్గొన్నారు. అనంతరం కుంటాల జలపాతంను సందర్శించిన సీతక్క, సుగుణక్క అక్కడి అందాలను తిలకించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రాతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జీవవైవిద్య క్షేత్ర పర్యటన

**కరీంనగర్ జిల్లా జై భీమ్ న్యూస్**




ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థుం జీవశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ నల్లక మనోజ్ కుమార్ ఆధ్వర్యంలో మహారాష్ట్రలో బల్లార్ పూర్ లో గల అటల్ భేహార్ వాజ్పేయి బొటానికల్ గార్డెన్ సందర్శిస్తూ వివిధ రకాల పూల మొక్కలు, ఎగ్జిబిషన్ సెంటర్, మ్యాథమెటిక్స్ పార్క్, కన్జర్వేషన్ జోన్ పార్కు, రోజ్ గార్డెన్, మ్యూజియం సెంటర్, పొదల గార్డెన్, ఔషధ మొక్కల గార్డెన్, పరిణామ గార్డెన్, నేచురల్ హిస్టరీ మ్యూజియం, జీవ సంరక్షణ పార్క్, పార్కులు విద్యార్థులలో సైన్స్ పట్ల అవగాహనను పెంపొందించడం వల్ల జీవవైవిధ్యాన్ని కాపాడడానికి వీలవుతుందని, ఈ యొక్క క్షేత్ర పర్యటన ద్వారా విద్యార్థు ప్రత్యక్ష అనుభవాల ద్వారా విషయా వగాహన పెరుగుతుంది. ఈ బొటానికల్ గార్డెన్లో ఐదు ఎకరాలలో కాగితం పూల గార్డెన్ ని అభివృద్ధి చేయడం జరిగింది ఇది విద్యార్థులను ఎంతగానో ఆకర్షించింది కాగితం పూలలోని వైవిధ్యాన్ని విద్యార్థులు అనుభవం ద్వారా అర్థం చేసుకోవడం జరిగింది. అదేవిధంగా తడాబా నేషనల్ పార్క్ సందర్శించడం జరిగింది. వివిధ రకాల వన్యప్రాణులు వాటి యొక్క సంరక్షణ వా ఆహారపు అలవాట్లు, వాతావరణ పరిస్థితుల ప్రభావం వాటిపై ఎలా ఉంది అనే విషయాన్ని విద్యార్థులు అవగాహన చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుజాత డాక్టర్, దేవేందర్,డాక్టర్ తిరుపతి,రవళి, రేఖా రాణి, రమ్య, ప్రియాంక, డిగ్రీ, పీజీ విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ భద్రకాళీ భద్రేశ్వరుల బ్రహ్మోత్సవాలకు మంత్రి కొండా సురేఖకు ఆహ్వానం

**ఆహ్వాన పత్రికను అందజేసిన దేవాలయ కార్య నిర్వహణ అధికారి, సహాయ కమిషనర్ శేషు భారతి**

**వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్**



ఈ నెల 29వ తేదీ నుండి వచ్చే నెల 10వ తేదీ వరకు జరుగు శ్రీ భద్రకాళీ భద్రేశ్వరుల శ్రీ కళ్యాణ బ్రహ్మోత్సవాల సందర్భంగా దేవదాయ శాఖ మంత్రి కొండ సురేఖని దేవాలయ కార్య నిర్వహణ అధికారి, సహాయ కమిషనర్ శేషు భారతి, ముఖ్య అర్చకులు చెప్పల వెంకట నాగరాజ్ శర్మ ఆహ్వాన పత్రికను అందజేసి ఆహ్వానించారు.

## కూకట్‌పల్లి జర్నలిస్టుల అండగా నిలిచిన వడ్డేపల్లి రాజేశ్వరరావు

**జర్నలిస్టుల సంక్షేమానికి కోటి విరాళం**
**తన జన్మదిన వేడుకల సందర్భంగా రూ.25లక్షల చెక్కు అందజేత**
**అభినందించిన మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్**

**కూకట్ పల్లి ఏప్రిల్19 (జై భీమ్ న్యూస్)**



నిత్యం ప్రజల పక్షాన పోరాటం చేసే జర్నలిస్ట్ యోధులకు కూకట్ పల్లి బిజెపి సీనియర్ నాయకులు, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు అండగా నిలిచారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం, శాశ్వత నిధిని ఏర్పాటు చేసుకోవాలని సూచించిన ఆయన కోటి రూపాయల విరాళాన్ని ప్రకటించారు. శనివారం ఆయన నివాసం వద్ద జరిగిన వడ్డేపల్లి రాజేశ్వరరావు జన్మదిన వేడుకల సందర్భంగా రూ. 25 లక్షల చెక్కును మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు అందజేశారు. చాలీచాలని జీతాలతో ఇబ్బందులు పడుతున్న జర్నలిస్టులను చూసి వారి కుటుంబ సభ్యులకు భరోసా కల్పిస్తూ తాను చెల్లించానని ఈ సందర్భంగా తెలిపారు. తన సూచన మేరకు కూకట్పల్లిలోని సీనియర్ జర్నలిస్టులు ఏకతాటిపైకి వచ్చి కూకట్పల్లి జర్నలిస్టు మ్యూచువల్లీ ఎయిడెడ్ కోపరేటివ్ హౌసింగ్ సొసైటీని ఏర్పాటు చేసుకున్నారని హర్షం వ్యక్తం చేశారు. తాను ఇస్తున్న కోటి రూపాయలను జర్నలిస్టులు శాశ్వత అవసరాలైన భూమి కొనుగోలు కోసం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ జర్నలిస్టులకు అండగా నిలిచిన వడ్డేపల్లి రాజును అభినందించారు. నాయకులకు, జర్నలిస్టులకు ఎంతో విడదీయరాని బంధం ఉంటుందని ఈరోజు వడ్డేపల్లి రాజు చేసిన పని మరింత బలోపేతం చేసిందని ఈటల ఆశాభావం వ్యక్తం చేశారు. జర్నలిస్టులు తమ సొంత కుటుంబాలను సైతం వదిలేసి ప్రజల సమస్యలే పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తుంటారని కొనియాడారు. యాజమాన్యాల నుంచి వచ్చే జీతభత్యాలు అంతంతమాత్రంగానే ఉంటాయని అన్నారు. జర్నలిస్టులకు పెద్ద మొత్తంలో డబ్బులను అందజేసేందుకు ముందుకు వచ్చిన రాజు మనసు ఎంతో గొప్పది అన్నారు. భవిష్యత్తులో ఆయన మరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకోవాలని జర్నలిస్టులకు అండగా నిలవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు గడ్డమీది బాలరాజు, ప్రధాన కార్యదర్శి ఆర్. కె.దయాసాగర్, కోశాధికారి ఎం ఏ కరీం, సీనియర్ జర్నలిస్టులు తొట్ల పరమేష్, నిమ్మల శ్రీనివాస్, విద్యా వెంకట్, నవీన్ రెడ్డి, వేణుమాధవ్, మాణిక్య రెడ్డి, నాగరాజు, లక్ష్మణ్, హరి, దామోదర్, విష్ణు, శ్రీనివాస్ యాదవ్, రాము, కైలాష్, మహేందర్, సాగర్ రెడ్డి, ప్రవీణ్ ,రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## నాన్న లేకున్నా..అమ్మ కష్టపడి చదివిస్తోంది

**సిద్దిపేట,ఏప్రిల్19(జై భీమ్ న్యూస్):**

ముక్కుపచ్చలారని ఓ చిన్నారి కథ విని మాజీ మంత్రి హరీశ్‌రావు భావోద్వేగానికి లోనయ్యారు. తండ్రి చనిపోయినా కష్టపడి చదువుతున్న ఆ చిన్నారి కథ విని కన్నీళ్లు పెట్టుకున్నారు. సిద్దిపేటలో స్కూల్ విద్యార్థులకు 'భద్రంగా ఉండాలి.. భవిష్యత్‌లో ఎదగాలి' అనే అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఓ చిన్నారి మాట్లాడుతూ.. నా పేరు సాత్విక.. నేను ఇక్కడికి రావడానికి మా అమ్మే కారణం.. నేను సెకండ్ క్లాస్‌లో ఉన్నప్పుడు మా నాన్న చనిపోయాడు. అప్పటినుంచి మా అమ్మే నన్ను మంచిగా చూసుకుంటుంది. కానీ నేనే ఊరికే తిడుతుండేదాన్ని. నేను ఇప్పటినుంచి మా మమ్మీని మంచిగా చూసుకుంటాను. మా మమ్మీకి మంచి పేరు తీసుకువస్తాను. ధన్యవాదాలు అని ఆ చిన్నారి వలవలా ఏడ్చేసింది. ఇక ఆ చిన్నారి చెప్పిన మాటలకు.. హరీశ్‌రావు కూడా కన్నీరు పెట్టుకున్నారు. సాత్వికను దగ్గరకు చేరదీసి ఏడ్వొద్దని చెప్పారు. తన పక్కన కూర్చోబెట్టుకుని ఆ పాపను ఓదార్చారు. అనంతరం హరీశ్‌రావు మాట్లాడుతూ.. అమ్మనాన్నల గౌరవాన్ని తమకు అర్థమయ్యేట్టు- చెప్పి, వాళ్ల విలువ తెలిసేటట్టు- చెప్పి, మనందరికి కళ్లు తెరిపించినటువంటి పిల్లలను చప్పట్లతో అభినందించాలి. ఈ పిల్లల బాధలు విని ప్రతి ఒక్కరూ రియలైజ్ కావాలి. తల్లిదండ్రుల విలువ ఏంటో అర్థమైందని అనుకుంటున్నా.. ఐ లవ్ మై పేరెంట్స్, ఐ లవ్ మై టీచర్స్ అని ప్రామిస్ చేయండి.. జీవితాంతం తల్లిదండ్రులు, టీచర్లను ప్రేమించాలి. అమ్మ కంటే మంచి కోరుకునే వారు ఈ భూమ్మీద ఎవరూ ఉండరు. ఫోన్లు చూస్తూ టైమ్ వేస్ట్ చేయొద్దు. అమ్మ మాట వినండి.. గౌరవించండి.. ఇవాళ్టి నుంచి మీ అందరిలో మార్పు వస్తుందని ఆశిస్తున్నా అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

## వోక్స్‌వ్యాగన్ టిగువాన్ నయా ఎడిషన్ లాంచ్..!



భారతదేశంలో బడ్జెట్ ఫ్రెండ్లీ కార్లతో ప్రీమియం కార్ల అమ్మకాలు కూడా అధికంగా ఉంటాయి. పిండి కొద్దీ రొట్టె అనే చందాన సొమ్ము బట్టి కార్‌లోని ఫీచర్లు ఉంటాయి. ముఖ్యంగా ప్రీమయం కార్లు అంటే టక్కున గుర్తొచ్చే వోక్స్‌వ్యాగన్ తన టిగువాన్ కారులో ఆర్ లైన్ పేరుతో నయా ఎడిషన్ లాంచ్ చేసింది. ఈ కారు ఎలా ఉందో? టీవీ-9 ప్రతినిధి స్వయంగా రివ్యూ చేశారు. భారతదేశంలో ప్రీమియం కార్ల ప్రియులు వోక్స్‌వ్యాగన్‌కు సంబంధించిన టాప్-లైన్ ప్రీమియం ఎస్‌యూవీ వోక్స్‌వాగన్‌కు టిగువాన్ అప్‌డేట్ వెర్షన్ కోసం చాలా రోజులుగా వేచి చూస్తున్నారు. ఈ నేపథ్యంలో తాజాగా వోక్స్‌వ్యాగన్ కంపెనీ తన అప్‌డేటెడ్ వెర్షన్ వోక్స్‌వ్యాగన్ టిగువాన్ ఆర్-లైన్‌ను విడుదల చేసింది. రూ.49 లక్షల ప్రారంభ ధరతో రిలీజ్ చేసిన ఈ కారు దూరప్రయణాల్లో ఎలాంటి అనుభూతినిస్తుందనే విషయాన్ని ఓ ప్రత్యేక వీడియో ద్వారా చూద్దాం.. ఉదయపూర్ నుంచి జైపూర్ వరకు 400 కిలోమీటర్లకు పైగా ప్రయాణంలో టీవీ9 బృందం వోక్స్‌వ్యాగన్ టిగువాన్ ఆర్-లైన్‌ను ఎంచుకుంది. ఈ కారులోని క్లైమేట్ కంట్రోల్ ఫీచర్ 42-43 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత మధ్య కారు లోపల సౌకర్యాన్ని మెరుగుపరుస్తుంది. అంతేకాకుండా కారులో ఉన్న ఏడీఏస్, మల్టీ డ్రైవ్ మోడ్ కారణంగా గంటకు 100 కి.మీ వేగంతో ఈజీగా దూసుకుపోవచ్చు. వోక్స్‌వ్యాగన్ టిగువాన్ ఆర్-లైన్ ఎస్‌యూవీ 2 లీటర్ ఇంజిన్‌తో వస్తుంది. అలాగే ఈ కారు 204 హెచ్‌పీ, 320 ఎన్‌ఎం టార్క్ ఉత్పత్తి చేస్తుంది. మీరు కారు యాక్సిలరేటర్ నొక్కిన వెంటనే లీనియర్ పవర్ పొందిన వెంటనే పికప్ మిమ్మల్ని ఆశ్చర్యానికి గురి చేస్తుంది.

## లావాదేవీల్లో జాగ్రత్తలు తప్పనిసరి..

### పరిమితి దాటితే పన్ను బాదుడు షురూ..!



దేశవ్యాప్తంగా డిజిటల్ లావాదేవీలు పెరుగుతున్నాయంటే ప్రజలు తమ ఆర్థిక నిర్వహణ కోసం పొదుపు బ్యాంకు ఖాతాలను ఎక్కువగా వినియోగిస్తున్నారని అర్థం. అయితే ఆ ఖాతాలకు ఆర్థిక పరిమితి ఉందని అది దాటితే ఆదాయపు పన్ను శాఖ నోటీసులు ఇస్తుందనే విషయం చాలా మందికి తెలియదు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిర్దేశించిన నిబంధనల ప్రకారం ప్రజలు ఒక ఆర్థిక సంవత్సరంలో తమ పొదుపు ఖాతాలో రూ. 10 లక్షల వరకు నగదు జమ చేయడానికి అనుమతి ఉంటుంది. అయితే ఈ పరిమితిని మించిపోవడం వల్ల ఆటోమెటిక్‌గా పన్ను విధించరు. అయితే ఆదాయపు పన్ను శాఖ అధికారులు మాత్రం నోటీసులు ఇస్తారు. వార్షిక సమాచార రిటర్న్ (ఏఐఆర్) ఫ్రేమ్‌వర్క్ కింద బ్యాంకులు అధిక విలువ కలిగిన నగదు లావాదేవీలను ఆదాయపు పన్ను శాఖకు నివేదించాల్సి ఉంటుంది. మీ డిపాజిట్లు రూ. 10 లక్షల పరిమితిని దాటితే ఆ నిధుల మూలాన్ని మీరు వివరించాల్సి ఉంటుంది. మూలాన్ని అధికారులకు నివేదించడంతో ఇబ్బందులు ఎదురైతే ఆ మొత్తంపై 60 శాతం వరకు పన్ను చెల్లించాల్సి ఉంటుంది. ప్రస్తుత బ్యాంకుల్లో రూ. 50,000 వరకు నగదు డిపాజిట్ల కోసం మీరు మీ పాన్ కార్డును చూపించాల్సిన అవసరం లేదు. ఆ మొత్తాన్ని మించిన ఏదైనా లావాదేవీ చేయాలంటే కచ్చితంగా పాన్ వివరాలను అందించాల్సి ఉంటుంది. ఈ నిబంధన వల్ల లెక్కించని సంపదను పర్యవేక్షించడానికి, అలాగే బ్యాంకింగ్ మార్గాల ద్వారా సంభావ్య మనీలాండరింగ్‌ను అరికట్టడానికి వీలు అవుతుంది. అలాగే ప్రజలు స్మార్ట్‌ఫోన్‌లు, ల్యాప్‌టాప్‌లు లేదా డిజిటల్ కెమెరాలు వంటి అధిక-విలువ కొనుగోళ్లకు రసీదులు, ఇన్‌వాయిస్‌లను నిర్వహించడం కూడా చాలా ముఖ్యమని నిపుణులు చెబుతున్నారు. ఆదాయపు పన్ను అంచనాల సమయంలో ఈ రికార్డులు కీలకమైన డాక్యుమెంటేషన్‌గా ఉపయోగపడతాయి. ప్రత్యేకించి అలాంటి వస్తువుల విలువ మీరు నివేదించిన ఆదాయానికి అసమానంగా కనిపించినప్పుడు. మీ పొదుపు ఖాతాలో డబ్బు ఉంచుకోవడం పూర్తిగా చట్టబద్ధమైనదే అయినప్పటికీ నియంత్రణా సరిహద్దుల్లోనే ఉండటం చాలా ముఖ్యం. ఆదాయ పత్రాలకు మద్దతు లేకుండా అకస్మాత్తుగా పెద్ద మొత్తాలు రావడం వల్ల సమస్యలు తలెత్తవచ్చు. సురక్షితంగా ఉండటానికి ఆదాయ వనరుల స్పష్టమైన వివరాలను మీ వద్ద ఉంచుకోవాలి. అవసరమైనప్పుడు మీ పన్ను రిటర్న్‌లలో ఎల్లప్పుడూ అధిక విలువైన లావాదేవీలను వెల్లడించడం మంచిది.

# త్వరలోనే చైనాతో మంచి డీల్



అమెరికా ఫెడరల్ రిజర్వ్ ఛైర్మన్ జెరోమ్ పావెల్‌పై డొనాల్డ్ ట్రంప్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు చైనాతోనూ సానుకూల చర్చలు జరుపుతున్నట్లు వెల్లడించారు. ట్రంప్ టారిఫ్ విధానాలపై తీవ్ర వ్యాఖ్యలు చేసిన జెరోమ్ పావెల్‌ను పరోక్షంగా హెచ్చరించారు. పావెల్ తొలగింపు త్వరగా జరగకూడదని భావిస్తున్నట్లు ట్రంప్ పేర్కొనడమే ఇందుకు నిదర్శనం. ఇతర సెంట్రల్ బ్యాంకులు వడ్డీరేట్లను తగ్గిస్తున్నప్పటికీ తాను అనుకున్న విధంగా యుఎస్ ఫెడ్ వేగంగా రేట్లను తగ్గించడం లేదని గురువారం పేర్కొన్నారు. యూరోపియన్ సెంట్రల్ బ్యాంక్ (ఇసిబి) ఎప్పుడో రేట్లు తగ్గించిందన్నారు. ఇకనైనా పావెల్ రేట్ల కోత చేపట్టాలన్నారు. 2026 చివరి వరకు పావెల్ పదవీ కాలం ఉంది. ఆయనను 2017లో ట్రంప్ నియమించారు. తర్వాత 2022లో పావెల్ పదవీకాలాన్ని బైడెన్ నాలుగేళ్ల పాటు పొడగించారు. ట్రంప్ వాణిజ్య విధానాలతో అమెరికాకు తీవ్ర పరిణామాలు తప్పవని జోరోమ్ పావెల్ ఇంతక్రితం రోజు అన్నారు. తమ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అవలంభిస్తోన్న అధిక టారిఫ్‌ల విధానంతో అమెరికాకు తీవ్ర ముప్పేనని అన్నారు. ట్రంప్ యంత్రాంగం ఇప్పటి వరకూ ప్రకటించిన సుంకాలు ఊహించిన దానికంటే ఎక్కువగా ఉన్నాయన్నారు. ట్రంప్ పాలనలో విధానపరమైన మార్పులు తమ కేంద్ర బ్యాంక్‌ను ముంచేశాయని ఆయన తీవ్ర స్థాయిలో విమర్శించారు. టారిఫ్‌ల వల్ల నెలకొన్న అనిశ్చితి ఆర్థిక వ్యవస్థకు శాశ్వత నష్టాన్ని కలిగించే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. తీవ్ర అనిశ్చితి పరిస్థితుల నేపథ్యంలో అమెరికా ఆర్థిక వ్యవస్థ మందగమనంలోకి అడుగుపెట్టొచ్చని పావెల్ అన్నారు. పావెల్ వ్యాఖ్యలను జీర్ణించుకోలేని ట్రంప్ పరోక్షంగా తీవ్ర హెచ్చరికలు చేయడం గమనార్హం.

# యూనివర్సిటీ కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ రెగ్యులర్ చేయాలని కేయూలో నిరవధిక సమ్మె





### న్యాయం చేసే వరకు పోరాటం కొనసాగిస్తాం

**కేయూ క్యాంపస్ జై భీమ్ న్యూస్:**

రాష్ట్రవ్యాప్తంగా 12 యూనివర్సిటీలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ జేఏసీ ఇచ్చిన పిలుపులో భాగంగా నేడు కాకతీయ యూనివర్సిటీలో నిరవధిక సమ్మెలోకి కేయూ కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు శనివారం వెళ్లడం జరిగింది. కాకతీయ యూనివర్సిటీ అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్ ఎదురుగా ఈ నిరోధిక సమ్మెను కొనసాగిస్తున్నారు. కేయూ నిరవధిక సమ్మెను ప్రారంభించడానికి కాకతీయ యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మాజీ రిజిస్టర్ ప్రొఫెసర్ ఏ సదానందం, యు జె సి మాజీ కోఆర్డినేటర్ సీనియర్ ప్రొఫెసర్ ఏం సారంగపాణిలు నేడు ప్రారంభించడం జరిగింది. నిరవధిక సమ్మెను ప్రారంభిస్తూ వారు మాట్లాడుతూ కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ రెగ్యులరైజేషన్ సమస్య మానవతా దృక్పథంతో ప్రభుత్వం పరిశీలించి డిగ్రీ జూనియర్ కళాశాల లెక్చరర్ రెగ్యులరైజేషన్ ప్రక్రియను ఎలాగైతే గత ప్రభుత్వం పూర్తి చేసిందో అదే మాదిరిగ యూనివర్సిటీలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులను చేయాలని కోరడం జరిగింది. యుజిసి నియమ నిబంధనలలో ఎక్కడ కాంట్రాక్ట్ అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయకూడదు అనేది పొందుపరచలేదని, కాంగ్రెస్ తన మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగానే సీఎం రేవంత్ రెడ్డి గారు తక్షణమే కాంట్రాక్ట్ అధ్యాపకుల సమస్యను పరిష్కరించాలని ఈ సందర్భంగా వారు కోరడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భవంలో కీలక పాత్ర పోషించిన యూనివర్సిటీలలో ఇటువంటి ఆందోళనకర పరిస్థితులు తలెత్తడం అవాంఛనీయమని తక్షణమే ఇట్టి సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. నేడు ఈ దీక్షలో కేయూ కాంట్రాక్ట్ అధ్యాపకులు డా. శ్రీధర్ కుమార్ లొద్, డా. వీణ,డా. సంగీత్, డా. శశిధర్, డా. కిషన్ దీక్షలో కూర్చోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో డా. పీ కరుణాకర్ రావు, డా. సంకినేని వెంకన్న, డా. ప్రవీణ్, డా. మాదాసి కనకయ్య, డా. సాదు రాజేష్, డా. సతీష్, డా. ఫిరోజ్, డా. నిరంజన్, డా. జూల సత్య, డా. చంద్రశేఖర్, డా. రఘు వర్ధన్ రెడ్డి, తూర్పాటి వెంకటేష్, సిద్ధార్థ, డా. శ్రీదేవి, డా. శ్రీలత,డా. కవిత, డా. స్వప్న, డా. వందన, డా. వాణిశ్రీ, డా. బ్లెస్సి ప్రియాంక, డా. సుజాత, డా. సునీత సునీత, డా. గడ్డం కృష్ణ, డా. బ్రహ్మం, డా. తదితరులు పాల్గొన్నారు.

# బంగారం అమ్మకాల్లో రెండో ముంబై..

ప్రొద్దుటూరు బంగారం వ్యాపారానికి 150ఏళ్ల చరిత్ర ఉంది. మొదట 20 మంది స్థానికులు ఈ బంగారం వ్యాపారాన్ని ప్రారంభించారు. ఆ తర్వాత వ్యాపారులతో పాటు స్వర్ణకారుల సంఖ్య రోజు రోజుకూ పెరుగుతూ వచ్చింది. బంగారు ఆభరణాలు తయారు చేయడంలో ఇక్కడి స్వర్ణకారులు మంచి నైపుణ్యం సంపాదించుకున్నారు. తెలుగు రాష్ట్రాల నుంచే కాదు... కర్ణాటక, తమిళనాడు నుంచి కూడా బంగారు కొనుగోళ్ల కోసం ఇక్కడికి వస్తుంటారు. ప్రొద్దుటూరు బంగారం వ్యాపారానికి 150ఏళ్ల చరిత్ర ఉంది. మొదట 20 మంది స్థానికులు ఈ బంగారం వ్యాపారాన్ని ప్రారంభించారు. ఆ తర్వాత వ్యాపారులతో పాటు స్వర్ణకారుల సంఖ్య రోజు రోజుకూ పెరుగుతూ వచ్చింది. బంగారు ఆభరణాలు తయారు చేయడంలో ఇక్కడి స్వర్ణకారులు మంచి నైపుణ్యం సంపాదించుకున్నారు. తెలుగు రాష్ట్రాల నుంచే కాదు%ొ% కర్ణాటక, తమిళనాడు నుంచి కూడా బంగారు కొనుగోళ్ల కోసం ఇక్కడికి వస్తుంటారు. 1960లో అప్పటి జనతా ప్రభుత్వం గోల్డ్ కంట్రోల్ యాక్ట్‌ను తీసుకొచ్చింది. ఈ యాక్ట్ ప్రకారం దేశంలో లైసెన్సు లేకుండా ఏ ఒక్కరూ బంగారు దుకాణాలు నిర్వహించకూడదు. రాయలసీమలోని కడపతో పాటు చిత్తూరు, అనంతపురం, కర్నూలు జిల్లాల్లో కూడా బంగారు దుకాణాలు నిర్వహించుకునేవారు. వీరంతా లైసెన్సు లేకుండా వ్యాపారాలు చేసేవారు. కానీ ఒక్క ప్రొద్దుటూరులో మాత్రం అప్పట్లోనే లైసెన్సు కలిగిన దుకాణాలు ఉండేవి. దీంతో రాయలసీమలోని ఇతర ప్రాంత వ్యాపారులు ప్రొద్దుటూరుపై ఆధారపడేవారు. ఇక్కడి నుంచి బంగారు కొనుగోలు చేసి వారి ప్రాంతాల్లో విక్రయించేవారు. నాటి భారత ప్రభుత్వం బంగారాన్ని టెండర్ల ద్వారా విక్రయించేది. ఆ టెండర్లలో పాల్గొన్న ప్రొద్దుటూరు వర్తకులు 90 శాతం బంగారాన్ని దక్కించుకునేవారు. పెద్ద మొత్తంలో బంగారాన్ని దక్కించుకోవడంతో దేశమంతా ప్రొద్దుటూరు వైపు చూసింది. ఆ రోజు నుంచి రెండో ముంబైగా, పసిడిపురిగా ప్రొద్దుటూరును పిలుస్తారు. ప్రొద్దుటూరు బంగారు వ్యాపారం తెలుగు రాష్ట్రాల్లోనే పెద్ద పరిశ్రమగా వెలుగొందుతోంది. ఒకప్పుడు మెయిన్‌బజార్‌లో మాత్రమే దుకాణాలు ఉండగా ప్రస్తుతం 10 వీధులకు దుకాణాలు, వర్క్ షాపులు విస్తరించాయి. సుమారు 1600కు పైగా బంగారు విక్రయించే దుకాణాలు, 1500కు పైగా వర్క్ షాపులు ఉన్నాయి. 5వేల మంది స్వర్ణకారులు ఈ రంగంపై ఆధార పడి జీవిస్తున్నారు. ముంబై, బెంగళూరు, చెన్నై మహానగరాలకు దీటుగా ఇక్కడ పసిడి విక్రయాలు జరుగుతున్నాయి. కేవలం నాణ్యతను మాత్రమే నమ్ముకున్నారు ఇక్కడి వ్యాపారస్తులు. ప్రొద్దుటూరుతో పాటు రాయలసీమ, నెల్లూరు జిల్లాలకు చెందిన స్వర్ణకారులు ఇక్కడ పని చేస్తున్నారు. మిషనరీ అందుబాటులో లేని రోజుల్లో ఇక్కడి స్వర్ణకారులు చేసిన ఆభరణాలకు మంచి గుర్తింపు ఉండేది. బెంగాల్ రాష్ట్రానికి చెందిన స్వర్ణకారులు అత్యధికంగా ప్రొద్దుటూరులో పని చేస్తున్నారు. కోరిన డిజైన్లలో నగలు తయారు చేయడంలో ఇక్కడి స్వర్ణకారులు సిద్ధహస్తులు. వివాహ ముహుర్తాలు, పండుగలు, అక్షయ తృతీయ రోజున ప్రొద్దుటూరు గోల్డ్ మార్కెట్ నూతన శోభను సంతరించుకుంటుంది. ఆన్‌లైన్‌ధరల ప్రకారం బంగారు విక్రయాలు నిర్వహిస్తారు. దీంతో ఏ షాపునకు వెళ్లినా ఒకటే ధర ఉంటుంది. అందువల్ల ప్రొద్దుటూరు బంగారాన్ని అందరూ ఇష్టపడతారు. దీంతో ప్రొద్దుటూరు ఫుల్ ఫేమస్ అయ్యింది. పసిడిపురిగా పేరుగాంచింది.






## భారత మహిళల హాకీజట్టులో పూజకు చోటు



భారత మహిళల హాకీజట్టులో వారణాసికి చెందిన 21ఏళ్ల పూజ యాదవ్ చోటు దక్కించుకుంది. వారణాసిలోని పూర్వాంచ్‌నుంచి భారత హాకీ జట్టులో చోటు దక్కించుకున్న తొలి ప్లేయర్‌గా పూజ యాదవ్ నిలిచింది. ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లే 26మంది భారత హాకీ బృందంలో పూజ యాదవ్ ఒకరు ఈ సిరీస్‌లో భాగంగా భారత హాకీజట్టు ఆస్ట్రేలియాతో టెస్ట్ సిరీస్‌లో పాల్గొనుంది. ఏప్రిల్ 26నుంచి మే 4 వరకు పెర్త్ హాకీ స్టేడియంలో నాలుగు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్ జరగనుంది. మార్చి నుంచి బెంగళూరులోని సారు జాతీయ శిక్షణా శిబిరంలో శిక్షణ పొందుతున్న పూజకు అనూహ్యంగా భారత జట్టులో చోటు దక్కడం విశేషం. ఈ సందర్భంగా పూజ మాట్లాడుతూ.. అంతర్జాతీయ హామీ పోటీల్లో చోటు దక్కడం కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేసినట్లు తెలిపారు. 2015నుంచి హాకీ పోటీల్లో శిక్షణ తీసుకుంటున్న పూజ.. జూనియర్ జాతీయ పోటీల్లో చాలాసార్లు చోటు కోల్పోయింది. 2025లో తొలిసారి సీనియర్ మహిళల హాకీ జట్టులో చోటు దక్కడంతో హర్షం వ్యక్తం చేసింది.

## పంజాబ్ ఆల్‌రౌండర్‌కు నయా వాల్ మాస్ వార్నింగ్

ఐపీఎల్ 2025లో పంజాబ్ కింగ్స్ ఆల్‌రౌండర్ గ్లెన్ మాక్స్వెల్ నిరాశజనకంగా ఆడుతున్నాడు. ఆరు మ్యాచ్‌ల్లో చాలా తక్కువ పరుగులు చేసి, స్థిరత లేకపోవడంతో పుజారా ఘాటుగా స్పందించాడు. “ఇప్పటికైనా మేలుకో” అంటూ పుజారా హెచ్చరించగా, మరో ఆటగాడైతే జట్టులో ఉండే అవకాశం లేదని పేర్కొన్నారు. అభిమానులు, నిపుణులు మాక్స్వెల్ ఫామ్‌పై అసంతృప్తి వ్యక్తం చేస్తుండగా, అతను తటస్థంగా కాకుండా బాధ్యతతో ఆడాలని సూచనలు వస్తున్నాయి. పంజాబ్ కింగ్స్ ఆల్‌రౌండర్ గ్లెన్ మాక్స్వెల్‌కు ఈ ఐపీఎల్ 2025 సీజన్ ఇప్పటివరకు పూర్తి నిరాశను మిగిల్చింది. మెగా వేలంలో రూ. 4.2 కోట్ల భారీ ధరకు కొనుగోలు చేయబడ్డ మాక్స్వెల్, తన ప్రదర్శనలతో అస్సలు న్యాయం చేయలేకపోతున్నాడు. ఆరు మ్యాచ్‌ల్లో కేవలం 8.20 సగటుతో 41 పరుగులు మాత్రమే చేసి, బంతితో కొంచెం మెరుగ్గా 4 వికెట్లు మాత్రమే తీసుకున్నాడు. బ్యాట్‌తో చూపిన దారుణమైన ప్రదర్శనపై భారత జట్టు మాజీ బ్యాట్స్‌మన్ చతేశ్వర్ పుజారా తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తూ, మాక్స్వెల్‌కి ఘాటు హెచ్చరిక జారీ చేశాడు. మాక్స్వెల్ మేల్కొనాల్సిన అవసరం ఉందని, ఇదే స్థాయిలో ప్రదర్శన ఇచ్చిన మరే ఆటగాడైనా ఇప్పటికే జట్టు నుండి బయటపడిపోయేవాడని పుజారా పేర్కొన్నారు. మాక్స్వెల్ తన ఆటను ఎలా ఆడుతున్నాడో, ఐపీఎల్‌ను ఎలా అర్థం చేసుకుంటున్నాడో ఎప్పటికప్పుడు మారడం లేదని, ఎనిమిది-పది సంవత్సరాల క్రితం ఎలా ఆడాడో ఇప్పుడు కూడా అలానే వ్యవహరిస్తున్నాడని పుజారా వ్యాఖ్యానించారు. “ఒక ఆటగాడిగా మేల్కొనాల్సిన సమయం వచ్చిందని నాకనిపిస్తుంది,” అంటూ జుగ్రాచీ జతీఅఎఅఅటశీ ౧20 టైమ్ అవుట్ షోలో వ్యాఖ్యానించాడు. ఐపీఎల్‌లో మాక్స్వెల్ కొన్ని అద్భుతమైన ఇన్నింగ్స్‌లు ఆడినప్పటికీ, అతని స్థిరత్వం ఎప్పటికీ ప్రశ్నార్థకంగా మారిన అంశంగా నిలుస్తోంది. అభిమానులు, క్రికెట్ నిపుణులు అతని ఫామ్‌పై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పుజారా మాటల్లో, “మీరు ఫ్రాంచైజీలో భాగమవడమనేది ఒక గొప్ప అవకాశం. జట్టు కోసం మీరు బాధ్యతగా ఉండాలి. మీరు ప్రదర్శన ఇవ్వకపోతే, విమర్శలు సహజం. మాక్స్వెల్ మళ్లీ నిలదొక్కుకోవాలి. ప్రస్తుతానికి అతను మాక్స్వెల్ కాబట్టి జట్టులో కొనసాగుతున్నాడు. ఇదే ఇంకొక ఆటగాడు అయితే అతనికి ఇదే అవకాశం లభించేది కాదు,” అని స్పష్టం చేశారు. మాక్స్వెల్ తన ఆటతీరు మార్చుకోవాల్సిన అవసరం ఉందని, క్యాజువల్‌గా కాకుండా పూర్తి బాధ్యతతో ఆడాల్సిన సమయం ఇదే







అని పుజారా సూచించాడు. ఇక మ్యాచ్ విషయానికి వస్తే, వర్షం కారణంగా ఆలస్యం అయిన ఈ మ్యాచ్‌ను 14 ఓవర్లకు పరిమితం చేశారు. మొదట బ్యాటింగ్ చేసిన ఆర్సీబి తరపున టిమ్ డేవిడ్ 26 బంతుల్లో 50 పరుగులతో అర్ధ సెంచరీ చేయగా, మొత్తం జట్టు తొమ్మిది వికెట్లు కోల్పోయిన 95 పరుగులు మాత్రమే చేసింది. పంజాబ్ కింగ్స్ బౌలర్లలో అర్ష్‌దీప్ సింగ్, యుజ్వేంద్ర చాహల్, మార్కో జాన్సెన్ కీలక వికెట్లు తీసి ఆర్సీబిని కష్టాల్లోకి నెట్టారు. లక్ష్యచేధనలో పంజాబ్ కింగ్స్ జట్టు 12.1 ఓవర్లలోనే విజయాన్ని సాధించింది. నెహాల్ వాధేరా 19 బంతుల్లో 33 పరుగులతో చమకగా ఆడాడు. ఆర్సీబి తరపున జోష్ హాజిల్‌వుడ్ 3 వికెట్లు తీసి ప్రభావశీలంగా బౌలింగ్ చేసినా, మిగిలిన బౌలర్లు సరైన మద్దతు ఇవ్వగా జట్టు ఓటమిని చవిచూసింది.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

## రెట్రో అంచనాలు తగ్గినట్టా పెరిగినట్టా



నిన్న సూర్య రెట్రో ట్రైలర్ రిలీజయ్యింది. కంగువా అల్ట్రా డిజాస్టర్ తర్వాత ఇది ఖచ్చితంగా కంబ్యాక్ అవుతుందనే నమ్మకంతో హీరో, అభిమానులు ఇద్దరూ ధృడంగా ఉన్నారు. ఈ నేపథ్యంలో అందరి దృష్టి ట్రైలర్ మీదే ఉంది. అర్థమయ్యి కానట్టు వెరైటీగా కట్ చేసిన వీడియోలో దర్శకుడు కార్తీక్ సుబ్బరాజ్ కథను చెప్పీ చెప్పకుండా అసలు ట్విస్టులను తెలివిగా దాచేశాడు. ఎంత ట్రై చేసినా ఇదో బాషా టైపు గ్యాంగ్ స్టర్ డ్రామా అని, కాకపోతే ట్రెండీగా ఉంటుందనే క్లారిటీ అయితే వచ్చేసింది. ప్రేమలు డైరెక్ట్ చేసిన ఆల్ఫోన్స్ పుత్రేన్ తో దీన్ని ఎడిట్ చేయించడం ప్రత్యేకత సంతరించుకుంది. ఇక అంచనాల విషయానికి వద్దాం. తెలుగు ఆడియెన్స్ కోణంలో చూసుకుంటే రెట్రో మీద ఒక్కసారిగా బజ్ వచ్చేంత కంటెంట్ ట్రైలర్ లో లేదు. స్టైలిష్ షాట్స్, ఇంటెలిజెంట్ టేకింగ్, సూర్య మార్క్ మేనరిజం, సంతోష్ నారాయణన్ నేపథ్య సంగీతం దేనికవే ప్రత్యేకంగా నిలబడ్డాయి కానీ కొంత మేర కన్ఫ్యూజన్ ఏర్పడిన మాట కూడా వాస్తవమే. మామూలుగానే కార్తీక్ సుబ్బరాజ్ శైలి చాలా విభిన్నంగా ఉంటుంది. మనోళ్లకు అంత సులభంగా కనెక్ట్ కాదు. అందుకే జిగర్ తండా డబుల్ ఎక్స్ తమిళంలో ఎంత బ్లాక్ బస్టర్ అయినా తెలుగులో మటుకు డిజాస్టరే. అతను చూపించే ఆర్గానిక్ స్టోరీ టెల్లింగ్ పద్ధతి టాలీవుడ్ ట్రెండ్ కు సూట్ కాదు.


## షారుఖ్ కంటే బిజీ.. రోజుకు మూడు సినిమాలకు నో




అనురాగ్ కశ్యప్.. బాలీవుడ్ చిత్రాలను ఫాలో అయ్యేవాళ్లకు పరిచయం చేయాల్సిన అవసరం లేని పేరు. గ్యాంగ్స్ ఆఫ్ వస్సీపూర్ సహా కొన్ని సెన్సేషనల్ సినిమాలు తీసి గొప్ప దర్శకుడిగా పేరు తెచ్చుకున్నాడు అనురాగ్. ఐతే చాలా ఏళ్ల నుంచి ఆయనకు సరైన విజయాలు లేవు. దీంతో దర్శకుడిగా సినిమాలు ఆపేశాడు. దీనికి తోడు బాలీవుడ్ దర్శక నిర్మాతలు, హీరోల విషయంలో అతడికి తీవ్ర అసంతృప్తి ఉంది. అందుకే ఈ మధ్య తాను బాలీవుడ్‌కు గుడ్ బై చెప్పేస్తున్నట్లు ప్రకటించి షాకిచ్చాడు. ఐతే తన గురించి బాలీవుడ్ మీడియాలో నెగెటివ్ వార్తలు రావడం.. సోషల్ మీడియాలోనూ నెగెటివ్ ప్రచారం జరగడం మామూలే. ఇలాంటి ప్రచారం మీదే ఇప్పుడు అనురాగ్ ఘాటుగా స్పందించాడు.తాను సినిమాల్లేకుండా ఖాళీ అయిపోయానని ఒక వర్గం ప్రచారం చేస్తోందంటూ అతను మండిపడ్డాడు. తాను షారుఖ్ కంటే బిజీ అని.. రోజుకు మూడు సినిమాలు రిజెక్ట్ చేసే స్థాయిలో ఉన్నానని అనురాగ్ ట్వీట్ చేయడం విశేషం. నేను సినిమాలు వదిలేశాను అనుకున్న వాళ్ళందరికీ ఒక్కటే సమాధానం. నేను నగరాలు మారాను కానీ సినిమాలు తీయడం మానలేదు. నేను నిరాశ చెంది వెళ్లిపోయానని అనుకునే వారందరికీ చెబుతున్నా. నేను ఇక్కడే ఉన్నాను. షారుఖ్ ఖాన్ కంటే బిజీగా ఉన్నాను (అలా కచ్చితంగా ఉండాలి, కానీ అతనంత డబ్బు మాత్రం సంపాదించను). 2028 వరకు నా డేట్స్ ఖాళీ లేవు. ఈ ఏడాది ఐదు సినిమాలు డైరెక్ట్ చేయబోతున్నాను, ఈ ఏడాది మూడు, వచ్చే ఏడాది మొదట్లో రెండు విడుదల కావచ్చు.

## ఈసారైనా బోర్డర్ దాటుతాడా?

స్టార్ ఇమేజ్ ఉన్న ప్రతి హీరో పాన్ ఇండియా రేంజికి ఎదిగిపోవాలనే ప్రయత్నిస్తున్నాడు ప్రస్తుతం. కొందరు హీరోలకు అనుకోకుండా కలిసి వచ్చి పాన్ ఇండియా స్థాయిలో ఫాలోయింగ్ సంపాదించేశారు. మిగతా హీరోలు కూడా వారిలా ఎదిగిపోవాలని ఎడతెగని ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. ఆల్రెడీ తమిళంలో కాస్త ఫాలోయింగ్ ఉన్న నేచురల్ స్టార్.. కొన్నేళ్ల నుంచి తన చిత్రాలకు పాన్ ఇండియా స్థాయిలో రీచ్ పెంచడానికి పయత్నిస్తున్నాడు. దసరా, హాయ్ నాన్న, సరిపోదా శనివారం.. ఈ చిత్రాలన్నీ బహు భాషల్లో ప్రకటించినవే. కానీ రిలీజ్ టైం దగ్గర పడేసరికి తెలుగులో మాత్రమే అవి ప్రభావం చూపాయి. 'సరిపోదా శనివారం' తమిళంలో ఓ మోస్తరుగా ఆడింది. మిగతా భాషల్లో రిలీజ్ నామమాత్రమే. కానీ నాని మాత్రం తన ప్రయత్నం ఆపట్లేదు. తన కొత్త చిత్రం 'హిట్-3'ని కూడా పాన్ ఇండియా స్థాయిలో రిలీజ్ చేయడానికి సన్నాహాలు చేసుకుంటున్నాడు. నాని కెరీర్లో హీరోయిజం, అలాగే వయొలెన్స్ పీక్స్‌లో ఉండబోతున్న సినిమాగా 'హిట్-3' కనిపిస్తోంది. హిట్ సిరీస్‌లో గత రెండు చిత్రాలూ ఓటీటీలో వివిధ భాషల ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించాయి. నాని గత చిత్రాలు కూడా ఓటీటీలో ఇలాగే మంచి ఆదరణ పొందాయి. ఈ నేపథ్యంలో 'హిట్-3'కి ఇతర భాషల్లో కూడా కొంత డిమాండ్ ఉన్నట్లే కనిపిస్తోంది. నాని ఇతర భాషల్లోనూ సినిమాను కొంచెం గట్టిగా పుష్ చేసి, రిలీజ్ సరిగా ప్లాన్ చేస్తే 'హిట్-3' పాన్ ఇండియా స్థాయిలో హిట్టయ్యే అవకాశముంది. ఈ సినిమా మీద నాని చాలా ధీమాగా ఉన్నాడు. హీరోయిజం వేరే లెవెల్లో ఉండే ఈ సినిమాతో తన స్టార్ ఇమేజ్ ఇంకా పెరుగుతుందని అతను నమ్మకంతో ఉన్నాడు.



# టాలెంట్ ఉంది.. కానీ క్యారెక్టర్?



షైన్ టామ్ చాకో.. తెలుగు ప్రేక్షకులకు కొత్తగా పరిచయం చేయాల్సిన అవసరం లేని పేరు. 'దసరా' చిత్రంలో అతడి పాత్ర, నటన మనవాళ్లకు విపరీతంగా నచ్చేసింది. ఆ తర్వాత దేవర, డాకు మహారాజ్, రాబిన్ హుడ్ సహా పలు చిత్రాల్లో నటించి తెలుగులో బాగా పాపులర్ అయ్యాడతను. పాత్ర ఎలాంటిదైనా ఒక నటుడిని చూడగానే ప్రేక్షకుల్లో ఒక క్యూరియాసిటీ కలగడం అందరి విషయంలో జరగదు. ఈ ప్రత్యేకత టామ్ చాకో లాంటి విలక్షణ నటులకే సొంతం. కెరీర్ ఆరంభంలో ప్రకాష్ రాజ్ సైతం ఇలాంటి గుర్తింపే తెచ్చుకున్నాడు. ఐతే టామ్‌లో టాలెంట్‌కు కొదవ లేదు. సైకో క్యారెక్టర్లను పండించడంలో అతడి నైపుణ్యమే వేరు. స్వతహాగా మలయాళ నటుడైనప్పటికీ ఇప్పుడు తెలుగు, తమిళంలో బోలెడన్ని అవకాశాలు అతడి చేతిలో ఉన్నాయి. వీటిని ఉపయోగించుకుని నటుడిగా చరిత్రలో నిలిచిపోయే అవకాశం షైన్‌కు ఉంది. కానీ అతడికి అలాంటి ఉద్దేశాలేమీ ఉన్నట్లు కనిపించడం లేదు. తెర మీదే తాను చేసే పాత్రల తరహాలోనే నిజ జీవితంలో కొంచెం తేడా అనే పేరు టామ్‌కు మొదట్నుంచి ఉంది. సహచర ఆర్టిస్టులతో తప్పుగా ప్రవర్తించడం.. స్టేజ్ మీద అతి చేయడం.. ఇంటర్వ్యూల్లో హద్దులు మీరి ప్రవర్తించడం.. ఇలా అతడితో ముడిపడ్డ వివాదాలు ఎన్నో. ఇవన్నీ చాలవన్నట్లు డ్రగ్స్‌తో ముడిపడి తన పేరు పలుమార్లు వివాదాల్లోకెక్కింది. సినిమా సెట్స్‌లో డ్రగ్స్ సేవించినట్లు కూడా తనపై ఆరోపణలున్నాయి. తాజాగా అతను ఓ హోటల్లో డ్రగ్స్ తీసుకుంటుండగా.. పోలీసులు రైడ్ చేయడం, అతను హడావుడిగా పారిపోవడం.. సదరు వీడియో సోషల్ మీడియాలోకి రావడంతో షైన్ పేరు మార్మోగుతోంది.

## కమల్ పొన్నియన్ సెల్వన్ ఎందుకు చెయ్యలేదంటే..




కమల్ హాసన్, మణిరత్నంలది లెజెండరీ కాంబినేషన్. వీరి కలయికలో వచ్చిన నాయగన్.. ఇండియన్ ఫిలిం హిస్టరీలోనే అత్యుత్తమ చిత్రాల్లో ఒకటిగా నిలిచిపోయింది. ఐతే అలాంటి కల్ట్ బ్లాక్ బస్టర్ మూవీ అందించిన ఈ జోడీ.. ఆ తర్వాత 36-37 ఏళ్ల పాటు సినిమా చేయకపోవడం ఆశ్చర్యం కలిగించే విషయమే. ఐతే ఎట్టకేలకు ఇప్పుడు ఈ డ్రీమ్ కాంబినేషన్లో థగ్ లైఫ్ అనే సినిమా రాబోతోంది. గత ఏడాదే ఈ చిత్రం పట్టాలెక్కింది. జూన్‌లో రిలీజ్‌కు రెడీ అవుతున్న ఈ సినిమా నుంచి తొలి పాటను తాజాగా లాంచ్ చేసింది చిత్ర బృందం. ఈ సాంగ్ లాంచ్ సందర్భంగా జరిగిన ప్రెస్ మీట్లో విలేకరుల నుంచి ఎదురైన ఆసక్తికర ప్రశ్నలకు కమల్, మణిరత్నం జోడీ సమాధానాలు ఇచ్చింది. నాయగన్ లాంటి కల్ట్ మూవీ తర్వాతి ఇన్నేళ్ల పాటు కమల్‌తో సినిమా ఎందుకు చేయలేకపోయారు అని ఓ విలేకరి మణిరత్నంను అడిగితే.. ఆయన నన్ను పిలవలేదు అంటూ సింపుల్ ఆన్సర్ ఇచ్చి నవ్వేశారు మణిరత్నం. ఐతే ఇంతలో మైక్ అందుకున్న కమల్ హాసన్.. తాము కలిసి పని చేయడానికి గతంలో ప్రయత్నాలు జరిగాయని వెల్లడించారు. మణిరత్నం కొన్నేళ్ల ముందు ఒక సినిమా ప్రతిపాదన చేశారని.. తన సొంత నిర్మాణ సంస్థలో ఆ సినిమా చేయడానికి కథను కూడా కొన్నామని.. కానీ ఆ సినిమాకు అయ్యే బడ్జెట్ కోసం ప్రణాళికలు వేయగా.. చివరగా తేలిన అంకె చూసి బెంబేలెత్తిపోయామని.. ఇది వర్కవుట్ కాదని భావించి తాము వెనక్కి తప్పుకున్నామని కమల్ తెలిపారు. ఈ విషయమంతా చెప్పి.. చివర్లో ఆ సినిమా పేరేంటో వెల్లడించారు. ఆ చిత్రమే.. పొన్నియన్ సెల్వన్ అట. తమిళ సినీ చరిత్రలోనే అత్యధికంగా రెండు భాగాలకు కలిపి పొన్నియన్ సెల్వన్ బడ్జెట్ రూ.600 కోట్లకు పైగానే అయింది. కమల్ వెనక్కి తగ్గాక లైకా ప్రొడక్షన్స్‌లో ఆ సినిమా చేశారు మణిరత్నం. ఫస్ట్ పార్ట్ మంచి ఫలితమే అందుకున్నప్పటికీ పార్ట్-2 మాత్రం నిరాశపరిచింది. ఓవరాల్‌గా పెట్టిన బడ్జెట్‌ను అటు ఇటుగా రాబట్టిందా సినిమా.

# మహేష్ ఫ్యాన్స్ ఎమోషన్లు...

వెనకటికో పాత కథ ఉంది. కష్టాలతో విసిగి వేసారిపోయిన ఒకడికి బంగారు బాతు దొరుకుతుంది. దాని లక్షణం ఏంటంటే రోజుకో బంగారు గుడ్డు టంచనుగా ఇస్తుంది. దాన్ని అమ్ముకుని కుటుంబంతో దర్జాగా బ్రతుకుతూ రోజులు గడిపేస్తూ ఉంటాడు. హఠాత్తుగా ఓ రోజు వాడికో పిచ్చి ఆలోచన వస్తుంది. రోజుకో బంగారు గుడ్డు ఇచ్చే బాతు లోపల ఇంకెంత బంగారం ఉందో, ఒకేసారి కోసి చూస్తే మళ్ళీ మళ్ళీ ఇదే పని చేయాల్సిన అవసరం ఉండదు కదా అనుకుంటాడు. క్షణం ఆలస్యం చేయకుండా కత్తి తీసుకుని బాతుని చంపేసి పొట్ట లోపల చూస్తే మాంసం తప్ప ఏముండదు. దీంతో తప్పు తెలుసుకుని ఘొల్లుమంటాడు.ఇప్పుడీ చిట్టి స్టోరీ చెప్పడానికి కారణం మహేష్ బాబు అభిమానుల ఎమోషన్లు. పాత రీ రిలీజులను వాళ్ళు ఆదరిస్తున్న వైనం డిస్ట్రిబ్యూటర్లు, నిర్మాతల అత్యాశకు తెరతీసి సమయం సందర్భంగా లేకుండా వరసగా థియేటర్లలో వదులుతూ వాటి విలువను తగ్గించేస్తున్న వైనం ఆందోళన కలిగిస్తోంది. ఈ వారం ఒక్కడు, అంతకు ముందు సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టుని విడుదల చేయడం చూశాం. వచ్చే వారం ఏప్రిల్ 26 భరత్ అనే నేను వస్తుండగా ఆపై నెల మే 30 ఖలేజా, మే 31 అతిథిలను వరుసగా ప్లాన్ చేశారు. ఎంత కృష్ణ పుట్టినరోజు అయితే మరీ ఒకేసారి రెండు అంటే సెలబ్రేషన్స్ పరంగా ఫ్యాన్స్ మీద చాలా భారం పడుతుంది. అతిథి ఎప్పుడో ప్లాన్ చేసింది కానీ ఖలేజాని హఠాత్తుగా తీసుకొచ్చారు. ఇదంతా ఎందుకు చెప్పాల్సి వస్తోందంటే అభిమానుల ఎమోషన్లు చాలా సున్నితమైనవి.




# 25న 'సారంగపాణి జాతకం' విడుదల



ప్రియదర్శి కథానాయకుడిగా నటించిన 'సారంగపాణి జాతకం' సినిమా ఈనెల 25న విడుదల కానుంది. వాస్తవంగా ఈనెల 18న విడుదల కావాల్సివుంది. బయ్యర్ల కోరిక మేరకు ఈనెల 25న విడుదల చేయబోతున్నట్లుగా నిర్మాత శివలెంక కృష్ణప్రసాద్ తెలిపారు. కథానాయకుడు ప్రియదర్శి, దర్శకుడు మోహన్‌కృష్ణ ఇంద్రగంటి కాంబినేషన్‌లో ఈ సినిమా తెరకెక్కింది. శివలెంక కృష్ణప్రసాద్ మరికొన్ని విషయాలు తెలిపారు. 'మా శ్రీదేవి మూవీస్ పేరు ప్రఖ్యాతులు నిలబెట్టే సినిమా అవుతుంది. కంప్లీట్ ఎంటర్‌టైనర్ తీయాలనే నా కోరిక ఈ సినిమాతో నెరవేరింది. ఫస్ట్‌కాపీతో సహా సినిమా రెడీ అయ్యింది. సెన్సార్ కార్యక్రమాలు కూడా పూర్తయ్యాయి. ఈనెల 25న మీకు రెట్టింపు ఆనందాన్ని కల్గించే విధంగా మా 'సారంగపాణి జాతకం' థియేటర్లలో విడుదల కానుంది' అని వివరించారు. రూప కొడువాయూర్ కథానాయిక. నరేష్ విజయకృష్ణ, తనికెళ్ల భరణి, శ్రీనివాస్ అవసరాల, వెన్నెల కిశోర్, వైవా హర్ష, శివన్నారాయణ, అశోక్‌కుమార్, రాజా చెంబోలు, వడ్లమాని శ్రీనివాస్, ప్రదీప్ రుద్ర, రమేష్‌రెడ్డి, కల్పలత, రూపలక్ష్మి, హర్షిణి, తదితరులు ప్రధాన పాత్రల్లో నటించారు. వివేక్ సాగర్ సంగీతాన్ని అందించారు.